మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

తిరుపతి
శుక్రవారం
23-06-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 168
పేజీలు : 8

AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM

ఆషాడ మాసం, శుక్రవారం, తిథి : పంచమి సా.07.54 వరకు, నక్షత్రం: మఖ, సా : 07.18 వరకు, వర్జ్యం: సా.05.48-07.36 వరకు, దుర్ముహూర్తం: మ.12.44-01.36 వరకు, రాహుకాలం: రా.10.40-12.18 వరకు

మళ్లీ జైలు తప్పేలా లేదు

పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్-కు షాక్..

యూట్యూబ్ ద్వారా పాకిస్తాన్ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు

ఇమ్రాన్ ఖాన్‌పై 140కి పైగా కేసులు ఉన్నాయి

నన్ను జైలులో పెట్టినా నేను ప్రభుత్వానికి లొంగిపోను

మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్

2



ఇది భారతీయులకు గౌరవం

ఇరు దేశాల పతాకాలు సరికొత్త శిఖరాలను చేరాలి

రెండు దేశాలు తమ వైవిధ్యాన్ని గర్విస్తున్నాయి

మా పునాది ప్రజాస్వామ్య విలువలపై ఆధారపడి ఉంది

భారతదేశం, అమెరికాల మధ్య స్నేహం ప్రపంచానికి అనుబంధంగా ఉంటుంది

ప్రపంచ సమస్యలపై బైడెన్‌తో చర్చించా: ప్రధాని మోడీ

వాషింగ్టన్, జూన్ 22: అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఆత్మీయ స్వాగతానికి ప్రధాని నరేంద్ర మోడీ ధన్యవాదాలు తెలిపారు. 140 కోట్ల భారతీయులకు లభించిన గౌరవంగా భావిస్తున్నామని ప్రధాని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ గురువారం వైట్‌హౌస్‌లో ప్రసంగించారు. అమెరికాలోని 4 మిలియన్ల ఎన్ఆర్ఐలకు గౌరవంగా భావిస్తున్నామని

..మిగతా 2లో

రాష్ట్రంలో

రూ.1425 కోట్ల పెట్టుబడులు

క్రిబ్‌కో గ్రీన్, విశ్వసముద్ర ఎనర్జీ, సీసీఎల్ పరిశ్రమలకు శంకుస్థాపన

పరిశ్రమలతో రైతులకు, నిరుద్యోగులకు మేలు

ఎలాంటి సహకారం కావాలన్నా అండగా ఉంటాం: సీఎం

ఇది ఎంతో సుదినం

సీఎం జగన్

అమరావతి, జూన్ 22 (మనం న్యూస్) : ఏపీలో మరో రూ.1425 కోట్ల పెట్టుబడులు సాకారం అవుతున్నాయి. పలు ప్రాజెక్టులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు.క్రిబ్‌కో గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్, విశ్వసముద్ర బయో ఎనర్జీ, సీసీఎల్ ఫుడ్ అండ్ బెవరేజెస్ పరిశ్రమలకు సీఎం శంకుస్థాపన చేశారు. అనంతరం గోద్రెజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ సంస్థను ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ, దాదాపుగా రూ.1425 కోట్ల పెట్టుబడితో 3 జిల్లాల్లో మంచి కార్యక్రమం జరుగుతుందని, దీని వల్ల దాదాపుగా 2500 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఈ జిల్లాల్లో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. మూడు ప్లాంట్లకు శంకుస్థాపన చేయడంతో పాటు ఒక ప్లాంట్ను ప్రారంభిస్తున్నాను. శంకుస్థాపన చేసిన ప్లాంట్లన్నీ కూడా త్వరలో నిర్మాణం అవుతాయని ఆయన అన్నారు. నెల్లూరులో క్రిబ్‌కో ఆధ్వర్యంలో దాదాపుగా రూ.610 కోట్ల పెట్టుబడితో ఇథనాల్ తయారీ ప్లాంట్ వస్తుంది. 12 నెలల్లోపే ఈ కర్మాగార

..మిగతా 2లో

తల్లుల ఖాతాల్లో అమ్మఒడి నిధులు

2

ఆడుదాం ఆంధ్ర..

క్రీడా సంబరాలపై సీఎం జగన్ సమీక్ష..

చక్కటి స్ఫూర్తిని నింపేలా ఆటల పోటీలు సాగాలి

వైఎస్సార్ స్టేడియంను.. క్రీడలకు సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌గా తీర్చిదిద్దే దిశగా ముందడుగులు

2

ప్రధాని మోడీ మౌనమేలా?

మణిపూర్ భగ్గుమంటున్నా ప్రధాని పెదవి విప్పకుండా మౌనం వహించారు

ప్రధాని లేని సమయంలో అఖిలపక్ష సమావేశమా ?

రాహుల్ గాంధీ

2

పవన్.. కాకినాడ పరువు తీయకు

నారా వారి వాహనంలో ద్వారంపూడి జపం చేస్తున్నావు

చంద్రబాబు పెదనాన్న, లోకేష్ తమ్ముడు అనుమతి తీసుకుని కాకినాడలో నాపై పోటీ చేయాలి

పవన్‌పై ద్వారంపూడి విమర్శల దాడి

కాకినాడ, జూన్ 22 (మనం న్యూస్) : జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కాకినాడలో వారాహి విజయ యాత్రలో చేసిన ఆరోపణలకు కాకినాడ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి కౌంటర్ ఇస్తూనే ఉన్నారు. తాజాగా మరోసారి పవన్ కళ్యాణ్‌పై ద్వారంపూడి విమర్శల దాడి చేశారు. నారావారి వాహనంలో పవన్ కళ్యాణ్ ద్వారంపూడి జపం చేస్తున్నాడు అంటూ ఎద్దేవా చేశారు. పవన్ కళ్యాణ్ కాకినాడలో పోటీ చేసి గెలవాలని నేను సవాల్ చేసినా స్పందన లేదు. చంద్రబాబు పెదనాన్న, లోకేష్ తమ్ముడు

..మిగతా 2లో

సీపీఎస్‌ను రద్దు చేస్తాం

జనసేన అధికారంలోకి రాగానే సంపూర్ణంగా రద్దు చేస్తాం

జనసేన అధినేత పవన్ కల్యాణ్ హామీ

జిల్లాకు అంబేద్కర్ పేరు పెట్టడానికి పెద్ద గొడవే చేశారు

గొడవలు పెంచే వాడు నాయకుడు కాదు.. గొడవలు తగ్గించే వాడు నాయకుడు కావాలి : పవన్ కల్యాణ్

అమలాపురం, జూన్ 22 (మనం న్యూస్) : కోనసీమ జిల్లకు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పేరు పెట్టడానికి చాలా పెద్ద గొడవే చేశారని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. జిల్లాకు అంబేద్కర్ పేరు పెట్టడం కోసం చేసిన పోరాటంలో 250 మందిపై నమోదైన కేసుల్ని వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. గురువారం జనసేన పార్టీ ఆధ్వర్యంలో గడియార స్తంభం సెంటర్ వద్ద నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొన్నారు. గాంధీ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం పవన్ మాట్లాడుతూ తాను ఓడిపోయినప్పటికీ రాజకీయాల్లో ఉండిపోవడానికి అభిమానుల ప్రేమ కవచంలా పని చేసిందని అన్నారు. మహానుభవుడు అంబెడ్కర్ పేరు పెట్టడానికి

..మిగతా 2లో

చెలరేగిన మంటలు

లోకమాన్య తిలక్ ఎక్స్‌ప్రెస్ కోచ్‌లో భారీ మంటలు..

భయంతో పరుగులు తీసిన ప్రయాణికులు

2

వైసీపీపై పోరాడలేక బీజేపీపై నిందలా..?

ఓ వైపు పొత్తు కోసం ప్రయత్నిస్తూనే..!

టీడీపీ నేతలపై విష్ణువర్ధన్ రెడ్డి ఫైర్

అమరావతి, జూన్ 22 (మనం న్యూస్) : తెలుగుదేశం పార్టీ నేతలపై ఫైర్ అయ్యారు బీజేపీ ఏపీ ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి.. వైసీపీపై పోరాడలేక బీజేపీపై నిందలెందుకు అచ్చెన్నాయుడు..? అంటూ నిలదీశారు.. ఆడలేక మద్దెల ఓడన్నట్లుగా తెలుగుదేశం పార్టీ తీరు ఉందని ఎద్దేవా చేసిన ఆయన.. చాలా ఎన్నికల్లో పోటీ చేయలేక పారిపోయారు.. ప్రతిపక్ష పార్టీగా వైసీపీ వైఫల్యాలపై నిలదీయలేకపోయారు.. ఇప్పుడు కేంద్రం, బీజేపీ చర్యలు తీసుకోవాలని

..మిగతా 2లో

హైదరాబాద్ దాటితే ఏముంది?

భూముల ధరలపై కేసీఆర్ ఎందుకు మాట్లాడారో తెలియదు

విశాఖలో ఎకరంతో తెలంగాణలో 150 ఎకరాలు కొనొచ్చు..

సీఎం కేసీఆర్‌కి మంత్రి అమర్‌నాథ్ కౌంటర్

అమరావతి, జూన్ 22 (మనం న్యూస్) : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నేతల మధ్య ఎప్పుడూ ఏదో ఒక ఇష్యూ నడుస్తూనే ఉంటుంది.. తాజాగా ఇప్పుడు భూముల రేట్లు కూడా ఇరు రాష్ట్రాల మధ్య విమర్శలు, కౌంటర్లకు దారి తీస్తోంది.. అయితే, ఈ భూముల విషయాన్ని ముందు ప్రస్తావించింది మాత్రం టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు.. 'ఒకప్పుడు ఆంధ్రాలో ఒక ఎకరం అమ్మితే.. తెలంగాణలో నాలుగెకరాలు కొనేవాళ్లు.. కానీ, ఇప్పుడు తెలంగాణలో ఎకరం అమ్మితే ఆంధ్రాలో యాభై ఎకరాలు, వందెకరాలు కూడా కొనే పరిస్థితి వచ్చింది' అని తెలిపారు చంద్రబాబు.. అయితే, పటాన్చెరులో ప్రస్తుతం ఉన్న భూమి ధరను ప్రస్తావిస్తూ.. చంద్రబాబు వ్యాఖ్యలను గుర్తు చేశారు సీఎం కేసీఆర్.. పటాన్‌చెరులో ఇప్పుడు రూ.30కోట్లు

..మిగతా 2లో



శ్రీవాణి ట్రస్ట్ నిధులపై అసత్య ప్రచారాలు

నిధులు ఎక్కడా దుర్వినియోగం కావడం లేదు : ఇవో

శ్రీవాణి ట్రస్టు ద్వారా ఇప్పటి వరకూ రూ.860 కోట్లను దాతలు సమర్పించారు

తిరుమల, జూన్ 22 (మనం న్యూస్): శ్రీవాణి ట్రస్టు విరాళాలపై వస్తున్న ఆరోపణలపై టీటీడీ ఈవో ధర్మారెడ్డి స్పందించారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ... శ్రీవాణి ట్రస్టు ద్వారా ఇప్పటి వరకూ రూ.860 కోట్లను దాతలు సమర్పించారని తెలిపారు. శ్రీవాణి ట్రస్టు నిధులు ఎక్కడా దుర్వినియోగం కావడం లేదని

..మిగతా 2లో

మంచిమాట

మన దగ్గర ఏముంది అనే ఆలోచన కంటే, మనకోసం ఎవరున్నారు అనే ఆలోచన నిజంగా కోటి కష్టాలను కూడా మరచిపోయేలా చేస్తుంది.

శుభోదయం

చెలరేగిన మంటలు

చెన్నై, జూన్ 22 : బేసిన్ బ్రిడ్జి సమీపంలోని లోకమాన్య తిలక్ ఎక్స్‌ప్రెస్ కోచ్‌లో గురువారం మంటలు చెలరేగడంతో అందులోని ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. రైలులో నుంచి ప్రయాణికులు పరుగెత్తుకుంటూ వస్తున్న దృశ్యాలు వీడియోలో కనిపిస్తున్నాయి. పరిస్థితి తీవ్రతను వీడియో రికార్డింగ్లో చూడవచ్చు, ఇక్కడ ప్రయాణీకులు త్వరగా ఎక్స్‌ప్రెస్ రైలును ఖాళీ చేయడం, సమీపంలోని లోకల్ రైలులో ఆశ్రయం పొందడం చూడవచ్చు. అగ్నిప్రమాదం నుండి తప్పించుకోవడానికి వారు త్వరత్వరగా సురక్షితంగా ఉండేందుకు భయంతో పరిగెత్తడం స్పష్టంగా వీడియోలో కనిపిస్తోంది. వివరాల్లోకి వెళితే.. లోకమాన్య తిలక్ ఎక్స్‌ప్రెస్ రైలు ఈరోజు సాయంత్రం 6 గంటలకు చెన్నై నుండి ముంబైకి బయలుదేరింది. సాయంత్రం 6.48 గంటలకు చెన్నై బేసిన్ బ్రిడ్జి సమీపంలోకి రాగానే రైలు ఇంజన్లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో షాక్కు గురైన లోకో పైలట్ వెంటనే రైలును ఆపేశాడు. రైల్వే పోలీసులకు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. వారు వెంటనే లోపలికి వచ్చి ఇంజిన్లోని మంటలు ప్రయాణికుల కంపార్ట్మెంట్లకు వ్యాపించకుండా ఆపారు. మరో గంటపాటు పోరాడి ఇంజిన్ మంటలను ఆర్పివేశారు. ఆ తర్వాత రీప్లేస్మెంట్ ఇంజన్ను అమర్చి రైలు అక్కడి నుంచి బయలుదేరేందుకు సిద్ధం చేశారు. ఇంజన్ హైవోల్టేజీ విద్యుత్ లైన్‌పై రుద్దడంతో మంటలు చెలరేగినట్లు సమాచారం. అయితే, ఖచ్చితమైన కారణం తెలియదు. విచారణ సాగుతోంది. అంతకుముందు రైలు ఇంజన్ మంటల్లో కాలిపోవడం చూసి ప్రయాణికులు కేకలు వేస్తూ కిందకు పరుగులు తీశారు. ఈ ఘటన అక్కడ తీవ్ర సంచలనం సృష్టించింది. ఈ రైలు మంటల కారణంగా అరక్కోణం మీదుగా నడిచే రైళ్లు స్వల్పంగా ఆలస్యమయ్యాయి.

ప్రధాని మోడీ మౌనమేలా?

న్యూఢిల్లీ, జూన్ 22 : మణిపూర్‌లో చెలరేగుతున్న హింసాత్మక సంఘటనలపై చర్చించడానికి ఈనెల 24న అఖిల పక్ష సమావేశం నిర్వహించనున్నట్టు గురువారం ఉదయం కేంద్ర మంత్రి అమిత్షా వెల్లడించారు. దీనిపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర ధ్వజమెత్తారు. 'గత ఏభై రోజులుగా మణిపూర్ భగ్గుమంటున్నా ప్రధాని మోడీ పెదవి విప్పకుండా మౌనం వహించారు. దేశంలో ఆయన లేనప్పుడు అఖిలపక్ష సమావేశానికి పిలుపునిచ్చారు. దీన్నిబట్టి ప్రధాని మోడీకి ఈ సమావేశం అంత ముఖ్యం కానట్టు కనిపిస్తోంది. అని రాహుల్ విమర్శించారు. ఈ సమస్యపై ప్రధాని మౌనం వహించడాన్ని కాంగ్రెస్ ప్రశ్నించింది. యుపిఎ చైర్పర్సన్ సోనియా గాంధీ ఈ హింస మణిపూర్ రాష్ట్రాన్ని తీవ్రంగా గాయపర్చిందని వ్యాఖ్యానించారు. యాధృచ్ఛికంగా ఒకరోజు ముందుగా అంటే 23న విపక్షాలు సమావేశమవుతున్నాయి. 2024 ఎన్నికల్లో బీజేపీని గట్టిగా ఎదుర్కోడానికి అనుసరించవలసిన వ్యూహాలపై వివిధ పార్టీలకు చెందిన నేతలు పాట్నాలో సమావేశమై చర్చించనున్నారు. అయితే కేంద్రం మొట్టమొదటిసారి మణిపూర్ సమస్యపై రాజకీయాలకు అతీతంగా అఖిలపక్షసమాశానికి పిలుపునివ్వడం గమనార్హం. కేంద్ర మంత్రి అమిత్షా అన్ని పార్టీలను ఆహ్వానించారని, పార్లమెంట్ లైబ్రరీ భవనంలో ఈ సమావేశం కానుందని అధికార వర్గాలు పేర్కొన్నాయి. మణిపూర్ ప్రతిష్టంభనపై చర్చిస్తారని చెప్పారు.

ఇది భారతీయులకు గౌరవం

(మొదటిపేజీ తరువాయి)

తెలిపారు. 3 దశాబ్దాల క్రితం సామాన్యుడిగా అమెరికా పర్యటనకు వచ్చానని వెల్లడించారు. నాడు వైట్ హౌస్‌ను బయటి నుంచి చూశానన్న ఆయన ప్రధాని అయ్యాక పలుమార్లు అమెరికా పర్యటనకు వచ్చానని చెప్పుకొచ్చారు. పెద్దఎత్తున జన నీరాజనాలతో తొలిసారి వైట్ హౌస్ ద్వారాలు తెరుచుకున్నాయన్నారు. అమెరికాలో నివసిస్తున్న ఎన్ఆర్ఐలు దేశ గౌరవాన్ని ఇనుమడింపచేస్తున్నారని మోడీ స్పష్టం చేశారు. భారతీయులు తమ నిబద్ధత, నైపుణ్యంతో దేశ గౌరవాన్ని పెంపొందిచారని ప్రధాని ప్రశంసించారు. ఇరుదేశాల వ్యవస్థలు, సంస్థలు ప్రజాస్వామ్య పునాదులపై ఆధాపడి ఉన్నాయన్నారు. ప్రజా ప్రయోజనాలు కాపాడడమే లక్ష్యంగా ఇరుదేశాలు పనిచేస్తున్నాయని సూచించారు. కోవిడ్ విపత్తు వేళ ప్రపంచం కొత్త రూపు సంతరించుకుందని ఆయన వెల్లడించారు. ఇరుదేశాలల స్నేహం విశ్వ సామర్థ్యాన్ని పెంచేందుకు దోహదం చేసిందన్నారు. ప్రపంచ ఆహారం కోసం ఇరుదేశాలు కలిసి పనిచేసేందుకు కంకణబద్ధులై ఉన్నాయన్నారు. ఇరుదేశాల వ్యూహాత్మక భాగస్వామ్యం ప్రజాస్వామ్య గొప్పతనానికి నిదర్శనమని ప్రధాని పేర్కొన్నారు. ప్రపంచ సౌభాగ్యం కోసం కలిసి పనిచేసేందుకు ఇరుదేశాలు కట్టుబడి ఉన్నాయన్నారు. ప్రపంచ శాంతి, సామరస్యం, స్థిరత్వానికి కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. ఇరుదేశాల సంబంధాలు, ప్రపంచ సమస్యలపై బైడెన్‌తో చర్చించామని సూచించారు. బైడెన్‌తో చర్చలు సానుకూల దృక్పథంతో సాగాయన్నారు. రెండు దేశాల పతాకాలు ఎప్పటికీ సరికొత్త శిఖరాలను చేరాలని ప్రధాని నరేంద్ర మోడీ పిలుపునిచ్చారు. జై హింద్ జై అమెరికా అంటూ తన ప్రసంగాన్ని ముగించారు.

మళ్లీ జైలు తప్పేలా లేదు

కరాచి, జూన్ 22 : పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్-కు ఎదురుదెబ్బ తగిలింది. లాహోర్-లోని ఆంటీ టెర్రరిజం కోర్టు నాన్ బెయిలబుల్ అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. దీంతో ఇమ్రాన్ మరోసారి జైలు పాలయ్యే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని అంటున్నారు. కొద్ది రోజుల క్రితం అవినీతి కేసులో ఇమ్రాన్ అరెస్టైన విషయం తెలిసిందే. ఆ సందర్భంలో పాకిస్తాన్ తెహ్రీక్ ఇ ఇన్సాఫ్ నేతలు పాకిస్తాన్ వ్యాప్తంగా పెద్ద ఎత్తున అల్లర్లకు పాల్పడ్డారు. ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేశారు. ఈ విషయమై ఇమ్రాన్ సహా పీటీఐ నాయకులపై పలు కేసులు నమోదు అయ్యాయి. ఈ కేసులపై విచారించిన ఆంటీ టెర్రరిజం కోర్టు.. నాన్ బెయిలబుల్ అరెస్ట్ వారెంట్ జారీ చేస్తూ ఆదేశాలు ఇచ్చింది. ఇదిలా ఉంటే.. బహుశా కోర్టు ఆర్డర్లను ముందే ఊహించిన ఇమ్రాన్ ఖాన్.. ప్రభుత్వం తనను జైలులో పెట్టినా వెనుకాడనని, తాను లొంగిపోనని, పాకిస్తాన్-లో చట్టబద్ధమైన పాలన కోసం పోరాడుతూనే ఉంటానని శపథం చేశారు. గతంలోని కేసులపైనే బెయిల్ తెచ్చుకోగా, తాజాగా అది గడువు ముగుస్తోంది. బెయిల్ పొడగింపు కోసం నాలుగు రోజుల క్రితం ఇస్లామాబాద్ వెళ్లారు. దీనికి ముందు యూట్యూబ్ ద్వారా పాకిస్తాన్ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. నన్ను జైలులో పెట్టినా నేను ప్రభుత్వానికి లొంగిపోను. చట్టబద్ధమైన పాలన, నా దేశ ప్రజలకు మంచి భవిష్యత్తు కోసం పోరాడుతూనే ఉంటాను' అని యూట్యూబ్ ద్వారా ఇచ్చిన ఖాన్ సందేశం ఇచ్చారు. ఇమ్రాన్ ఖాన్‌పై 140కి పైగా కేసులు ఉన్నాయి. అయితే ఇందులో ఉగ్రవాదం, హింస, దహన దాడులు, దైవదూషణ, హత్యాయత్నం, అవినీతి, మోసానికి ప్రజలను ప్రేరేపించడం వంటి 19 తీవ్రమైన కేసులు ఉన్నాయి. వీటి విషయంలోనే బెయిల్ కోసం సోమవారం లాహోర్ నుంచి ఇస్లామాబాద్ వెళ్లారు.

రాష్ట్రంలో రూ.1425 కోట్ల పెట్టుబడులు

(మొదటిపేజీ తరువాయి)

నిర్మాణం పూర్తవుతుంది. 500 కిలోలీటర్ల ప్రొడక్షన్ కెపాసిటీతో బయో ఇథనాల్ ప్లాంట్ రెండు దశల్లో ప్లాంట్ పూర్తయితే 1000 మందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయి. ఎలాంటి సహకారం కావాలన్నా ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది' అని సీఎం అన్నారు. ఒక్క ఫోన్ కాల్ దూరంలో మీకు అందుబాటులో ఉంటామన్న విషయాన్ని దృష్టిలో పెట్టుకొండి. ఇదే నెల్లూరు జిల్లాలో విశ్వసముద్ర బయో ఎనర్జీ ప్లాంట్ వస్తోంది. రోజుకు 200 కిలోలీటర్ల కెపాసిటీతో నెలకొల్పుతున్న బయో ఇథనాల్ ప్లాంట్ ఇది. దీనివల్ల 500 మందికి ప్రత్యక్షంగా ఉపాధి అవకాశాలు వస్తాయి. రూ.315 కోట్లతో వచ్చే ఈ ప్రాజెక్టు కూడా మరో 18 నెలల్లో అందుబాటులోకి వస్తుంది. చదువుకున్న మన పిల్లలకు ఈ ప్లాంట్ వల్ల ఉద్యోగ అవకాశాలు వస్తాయి. ఇది చాలా సంతోషకరమైన విషయం. ప్లాంట్ డైరెక్టర్ జితేంద్రతో పాటు యాజమాన్యానికి మనస్ఫూర్తిగా అభినందనలు అని సీఎం పేర్కొన్నారు. అదే విధంగా తిరుపతి జిల్లాలో కాంటినెంటిల్ కాఫీ కూడా ఫ్యాక్టరీ పెడుతోంది. రూ.400 కోట్ల పెట్టుబడితో.. ఏటా 16వేల టన్నుల కెపాసిటీతో ఈ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తున్నారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా 400 మందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయి. ఏలూరు జిల్లాలో గోద్రెజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ సంస్థ ఏర్పాటు చేస్తుంది.రూ.100 కోట్ల పెట్టుబడితో 400 టన్నుల సామర్థంతో ఎడిబుల్ ఆయిల్ రిఫైనరీ ప్రాజెక్టు విస్తరణకు వెళ్తున్నారు. ప్లాంట్ ఏర్పాటుకు మన దగ్గరకు వచ్చిన తర్వాత అనుమతి ఇచ్చిన కేవలం 9 నెలల్లోనే యూనిట్ను ప్రారంభోత్సవం చేసుకోవడం అభినందనీయం' అని సీఎం పేర్కొన్నారు. ఇందుకు కృషి చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన ప్రతి అధికారికి అభినందనలు. ఈ యూనిట్ వల్ల కూడా మరో 500 మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు. దాదాపుగా 2500 మందికి ఉద్యోగ అవకాశాలు.. రూ.1425 కోట్ల పెట్టుబడితో ఈ యూనిట్ల ఏర్పాటు ద్వారా.. గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్లో మనం చేసుకున్న ఎంఓయూలు కార్యరూపం దాల్చుతున్న మంచి ఘడియలు ఇవి అని సీఎం జగన్ అన్నారు.

సీఎం జగన్ చొరవతో పరిశ్రమలు: మంత్రి కాకాణి

బయో ఇథనాల్ ఎనర్జీ ప్లాంట్స్ శంకుస్థాపన అనంతరం మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. మనం ఎన్నో ఏళ్లుగా ఈ పరిశ్రమల కోసం ఎదురుచూస్తూ ఉన్నాము. ఈరోజు సీఎం జగన్ చొరవతో ఇక్కడ ఈ పరిశ్రమలకు శంకుస్థాపన చేసుకోగలిగాము. ఈ పరిశ్రమకు కావాల్సిన భూమిని సమకూర్చిన వారికి పరిహారం కూడా ఇచ్చాము. ఆ కుటుంబాలు ఆర్థికంగా ఎదగడానికి పరిశ్రమ యాజమాన్యాలు సహకరించాలని ఈ సందర్భంగా వారిని కోరుతున్నాను. రూ. 925 కోట్లతో నిర్మించనున్న ఈ రెండు బయో ఇథనాల్ ఎనర్జీ ప్లాంట్స్ పూర్తయితే స్థానికంగా ఉండే సుమారు 75 శాతం మంది యువతకు ఉపాధి కలుగుతుంది. క్రిబ్‌కు విశ్వ సముద్ర ప్రవేట్ లిమిటెడ్ అధ్వర్యంలో ఈ రెండు ప్లాంట్స్‌ను కాలుష్యం లేకుండా ఉండేందుకు అన్ని జాగ్రత్తలు తీసుకుని నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయా జిల్లాల కలెక్టర్లు, అధికార్లు, ప్రజా ప్రతినిధులు, కంపెనీల ప్రతినిధులందరికీ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. కంపెనీల సహకారం ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ... ఆల్ ది వెరీ బెస్ట్ టూ ఆల్ ఆఫ్ యూ అని సీఎం ప్రసంగం ముగించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, సీఎస్ డాక్టర్ కె ఎస్ జవహర్ రెడ్డి, పరిశ్రమలశాఖ స్పెషల్ సీఎస్ కరికాల వలవెన్, వ్యవసాయం, సహకార శాఖ ముఖ్య కార్యదర్శి చిరంజీవి చౌదరి, పరిశ్రమలశాఖ జాయింట్ డైరెక్టర్ పద్మావతి, ఏపీ పుడ్ ప్రాసెసింగ్ సీఈఓ ఎల్ శ్రీధర్ రెడ్డి, పలువురు పారిశ్రామిక వేత్తలు పాల్గొన్నారు.

తల్లుల ఖాతాల్లో అమ్మఒడి నిధులు

అమరావతి, జూన్ 22 (మనం న్యూస్) : ముఖ్యమంత్రి జగన్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. నవరత్నాల్లో కీలకమైన అమ్మఒడి నిధులకు ముహూర్తం ఖరారు చేసారు. సీఎం జగన్ ఈ నెల 28న కురుపాంలో పర్యటించనున్నారు. అక్కడ జరిగే సభలో పాల్గొని ఈ ఏడాది అమ్మ ఒడి నిధులు విడుదల చేయనున్నారు. దాదాపు 44 లక్షల మంది తల్లుల ఖాతాల్లో రూ.15 వేలు చొప్పున నిధులు జమ కానున్నాయి. అర్హుల జాబితాను ప్రకటించారు. ఇప్పటికే మూడు సార్లు ఈ నిధులను విడుదల చేసిన సీఎం.. నాలుగో విడత ఇచ్చేందుకు సిద్ధమయ్యారు. 28న అమ్మఒడి నిధుల విడుదల : ముఖ్యమంత్రి జగన్ మానసపుత్రిక అమ్మఒడి నిధులు ఈ నెల 28న విడుదల చేయనున్నారు. నవరత్నాల అమల్లో భాగంగా ప్రతీ ఏటా విద్యా అమ్మఒడి నిధులను సీఎం జగన్ విడుదల చేస్తున్నారు. అందులో భాగంగా అర్హులైన లబ్దిదారుల ఖాతాల్లో ఈ నిధులు జమ కానున్నాయి. ఈ రోజు లబ్దిదారుల జాబితా సిద్ధం చేసారు. విద్యార్థులకు 75 శాతం హాజరుతో పాటుగా ప్రభుత్వం నిర్దేశించిన నిబందనలకు అనుగుణంగా ఎంపికైన 43,96,402 మంది తల్లుల ఖాతాల్లో అమ్మఒడి నిధులు జమకానున్నాయి. ఉమ్మడి విజయనగరం జిల్లా కురుపాం నియోకవర్గంలో సీఎం జగన్ జరిగే కార్యక్రమంలో సీఎం జగన్ పాల్గొంటారు. నిధుల విడుదలతో పాటుగా బహిరంగ సభలో ప్రసంగిస్తారు.

అర్హుల జాబితా ఖరారు : అమ్మఒడి అర్హుల జాబితాను ఆన్ లైన్‌లో ఉంచటంతో పాటుగా స్థానిక సచివాలయాల్లోనూ లబ్దిదారుల జాబితా అందుబాటులో ఉంచనున్నారు. అమ్మఒడి పథకం కింద మూడేళ్ల కాలంలో ఏపీ ప్రభుత్వం రూ.19,617 కోట్లు అందించింది. గత ఏడాది ఒకటి నుండి ఇంటర్ వరకు చదువుతున్న 82,31,502 మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుస్తూ 43,96,402 మంది తల్లుల ఖాతాల్లో రూ. 6,595 కోట్ల రుపాయలను ముఖ్యమంత్రి బ్యాంకు ఖాతాలకు జమ చేసారు.

ఈ సారి అదే స్థాయిలో ఉండే అవకాశం ఉంది. దీనికి సంబంధించి ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. అమ్మఒడి పథకంలో తొలి ఏడాది తల్లులకు రూ.15 వేలు జమ చేసారు. గత ఏడాది నుంచి అమ్మఒడి కింద ఇచ్చే రూ.15వేల నుంచి పాఠశాల..టాయిలెట్ల నిర్వహణ కోసం ప్రభుత్వం రూ.2వేలు మినహాయిస్తోంది.

ఒక్కొక్కరి ఖాతాలో రూ 13 వేలు : టెన్త్ తర్వాత ఇంటర్లో చేరే వారికి పథకం కొనసాగుతుందని ప్రభుత్వం తాజాగా జారీ చేసిన మార్గదర్శకాల్లో స్పష్టం చేసింది. ఐటీఐ, పాలిటెక్నిక్, ట్రిపుల్ ఐటీల్లో చేరే వారికి విద్యా దీవెన, వసతి దీవెన పథకాలు వర్తిస్తాయని, వారికి అమ్మఒడి ఉండదని ప్రభుత్వం ఇప్పటికే స్పష్టత ఇచ్చింది. కుటుంబ ఆదాయం రూ.12 వేలు, గ్రామాల్లో రూ.10 వేల లోపు ఉండే వారిని ఈ పథకంలో అర్హులుగా చేర్చారు.

ఆదాయపన్ను చెల్లించేవారు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు, ప్రభుత్వ పెన్షనర్లు అమ్మఒడికి అర్హులు కాదని ప్రభుత్వం స్పష్టం చేసింది. పదో తరగతి తర్వాత ఇంటర్మీడియెట్ కాకుండా పాలిటెక్నిక్, ట్రిపుల్ ఐటీ వంటి కోర్సుల్లో చేరేవారికి జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన పథకాలను అమలు చేస్తారు.

ఆడుదాం ఆంధ్ర..

అమరావతి, జూన్ 22 (మనం న్యూస్) : 'ఆడుదాం ఆంధ్ర' పేరుతో నిర్వహించనున్న క్రీడా సంబరాలపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తన క్యాంపు కార్యాలయంలో గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు.. గ్రామ స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకూ పోటీల నిర్వహణపై వివరాలను సీఎం జగన్‌కు అందించారు. ఈ క్రమంలో ఈ ఆటలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని ఆయన అధికారులను ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ ఉన్న క్రీడాకారులను వెలికి తీయడానికి ఈ క్రీడా సంబరాలు ఉపయోగపడాలని పేర్కొన్నారు.

ప్రముఖ క్రీడాకారులను భాగం చేయండి..

చక్కటి స్ఫూర్తిని నింపేలా ఆటల పోటీలు సాగాలి. పోటీలకు వచ్చే క్రీడాకారులకు మంచి భోజనం సహా ఇతర సదుపాయాలు అందేలా చూడాలి. పోటీలను సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసుకోవాలి. రాష్ట్రానికి చెందిన ప్రముఖ క్రీడాకారులు అంతా ఈ పోటీల్లో భాగస్వామ్యం అయ్యేలా చూడాలి. రాష్ట్రంలో క్రికెట్ సహా ఇతర క్రీడల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి. విశాఖపట్నంలో మరో అత్యాధునిక క్రికెట్ స్టేడియం దిశగా అడగులు వేయాలి. ఇది సాకారం అయ్యాక ప్రస్తుతం విశాఖపట్నంలో ఉన్న వైయస్సార్ స్టేడియంను.. క్రీడలకు సెంటర్ ఆఫ్ ఎక్స్‌లోన్స్‌గా తీర్చిదిద్దేదిశగా ముందడుగులు వేయాలి. ఈ ఆలోచనను ముందుకు తీసుకెళ్లాలి అని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు.

సీఎస్‌కే ముందుకు వచ్చింది

ఇక రాష్ట్రంలో క్రికెట్ అభివృద్ధికి చెన్నై సూపర్ కింగ్స్ ముందుకు వచ్చిందన్న ముఖ్యమంత్రి జగన్.. కడప, తిరుపతి, మంగళగిరి, విశాఖపట్నంలలో క్రికెట్ అకాడమీల ఏర్పాటు దిశగా ముందుకు సాగాలంటూ అధికారులకు దిశానిర్దేశం చేశారు. కాగా ఈ సమీక్షా సమావేశంలో సీఎస్ డాక్టర్ కె.ఎస్.జవహర్‌రెడ్డి, క్రీడలు, యువజన సర్వీసులశాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ జి వాణీమోహన్, ఆర్థిక శాఖ కార్యదర్శి ఎన్ గుల్జార్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి, శాప్ వీసీ అండ్ ఎండీ కె.హర్షవర్ధన్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

సీపీఎస్‌ను రద్దు చేస్తాం

(మొదటిపేజీ తరువాయి)

చాలా పెద్ద గొడవ చేశారు. కోనసీమ అల్లర్ల కేసులో 250 మంది మీద పెట్టిన కేసులు ఎత్తేయండి. గొడవలు పెంచే వాడు నాయకుడు కాదు, గొడవలు తగ్గించే వాడు నాయకుడు' అని పవన్ అన్నారు. ఇంకా ఆయన మాట్లాడుతూ ''సీపీఎస్ అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో రద్దు చేస్తాను అన్నా పెద్దమనిషి ఎందుకు చేయలేదు? జనసేన అధికారంలోకి రాగానే సీపీఎస్ సంపూర్ణంగా రద్దు చేస్తాం. ఇన్ని వేల కోట్ల ఆయిల్ నిక్షేపాలు ఈ ప్రాంతం నుండి వెళ్తున్నాయి. అయినా ఈ ప్రాంతంలో సరైన ఆసుపత్రులు లేవు'' అని అన్నారు. ఇక బుధవారం కోనసీమలో అడుగు పెట్టినప్పుడు కోనసీమ వాడి వేడి తట్టుకోవడం నాకు కూడా కష్టం అయ్యిందని పవన్ అన్నారు. తాను ఓడిపోయిన రాజకీయాల్లో ఉండిపోవడానికి అభిమానుల ప్రేమ కవచంలా పని చేసిందని అన్నారు. గత ఎన్నికల్లో 35వేల పైచిలుకు ఓట్లు ఈ ప్రాంతం నుండి వేసి తనకు అండగా నిలిచారని గుర్తు చేసుకున్నారు. తెలంగాణ విభజన దగ్గర నుంచి ప్రతి ఒక్కరి దృష్టి ఉభయ గోదావరి జిల్లాల పైన ఉందని, రాజకీయంగా ఈ ప్రాంతం కీలకమని పవన్ అన్నారు.

అమలాపురంలో హైఅలర్ట్..

అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో పవన్ కల్యాణ్ బహిరంగ సభ నేపథ్యంలో పోలీసులు అలర్ట్ అయ్యారు. అమలాపురం ప్రధాన సెంటర్లలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అమలాపురం అల్లర్లు దృష్టిలో పెట్టుకుని భారీ భద్రతను ఏర్పాటు చేశారు పోలీసులు. ఎక్కడికక్కడ ట్రాఫిక్ డైవర్ట్ చేశారు.

శ్రీవాణి ట్రస్ట్ నిధులపై అసత్య ప్రచారాలు

(మొదటిపేజీ తరువాయి)

చెప్పారు. ఇప్పటి వరకూ 8,24,400 మంది భక్తులు శ్రీవాణి ట్రస్టు ద్వారా దర్శనం చేసుకున్నారన్నారు. గత నాలుగేళ్లుగా శ్రీవాణి ట్రస్ట్ ద్వారా ప్రతి రోజూ వెయ్యి మంది దర్శనం చేసుకుంటున్నారని చెప్పారు. 2018లో శ్రీవాణి ట్రస్ట్ ప్రారంభం అయ్యిందని.. అమరావతిలో రూ.150 కోట్లతో ఆలయం నిర్మించడానికి విరాళాల సేకరణ కోసం ట్రస్టుని ప్రారంభించినట్లు తెలిపారు. ఆ సమయంలో ఆశించినంత విరాళాల రాలేదన్నారు. శ్రీవాణి ట్రస్టు నిధులు దుర్వినియోగం అంటూ చేస్తున్న ఆరోపణల ద్వారా భక్తులు భగవంతునిపై నమ్మకం కోల్పోయే అవకాశం ఉందని అన్నారు. హిందూ ధర్మాన్ని పరిరక్షించాలని ఈవో ధర్మారెడ్డి కోరారు.కాగా.. శ్రీవాణి ట్రస్ట్‌పై ఇటీల టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఆరోపణలు గుప్పించిన విషయం తెలిసిందే. శ్రీవాణి ట్రస్ట్ టికెట్ల విషయంలో అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపించారు. శ్రీవాణి టికెట్లు తీసుకుంటే రసీదు ఇవ్వడం లేదని.. ఆ డబ్బులు ఎక్కడి వెళ్తున్నాయని ప్రశ్నించారు. తిరుమల శ్రీవారికి అపచారం చేస్తే పుట్టగతులు ఉండవంటూ చంద్రబాబు హెచ్చరించిన విషయం తెలిసిందే. దీనిపై టీడీపీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి స్పందిస్తూ... రాజకీయ కారణాలతో టీటీడీపై పలువురు అసత్య ఆరోపణలు చేస్తున్నారని చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి మండిపడ్డారు. శ్రీవాణి నిధులు ఎక్కడికీ పోలేదని... దాత ఇచ్చిన ప్రతీ రూపాయికి రసీదు ఇస్తున్నామని చెప్పారు. శ్రీవాణి ట్రస్టుపై అసత్య ఆరోపణలు చేస్తున్న నాయకులపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని, కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని వైవీ సుబ్బారెడ్డి హెచ్చరించారు.

పవన్.. కాకినాడ పరువు తీయకు

(మొదటిపేజీ తరువాయి)

అనుమతి తీసుకుని పవన్ కళ్యాణ్ కాకినాడలో నాపై పోటీ చేయాలి అంటూ ద్వారంపూడి ఎద్దేవా చేశారు. పవన్ కళ్యాణ్‌కు స్క్రిప్ట్ టీడీపీ ఆఫీస్ నుంచి వస్తుంది. వారు ఇచ్చినట్లుగా వారాహి యాత్రలో చదువుతూ నాపై పవన్ లేనిపోనీ నిందలు వేస్తున్నాడు అంటూ ద్వారంపూడి విమర్శించారు. పవన్ వ్యక్తిగతంగా ఉంటే మనం మనం చూసుకుందాం. పవన్ తన వ్యాఖ్యలతో కాకినాడకు చెడ్డ పేరు తీసుకువస్తున్నారు. పవన్ కొంచెం జ్ఞానంతో మాట్లాడు అంటూ ద్వారంపూడి సూచించారు. బెస్ట్ లివింగ్ సిటీ ఆఫ్ ఇండియాగా కాకినాడ నాలుగవ స్థానంలో ఉంది. పండించిన పంట మాకు ఇవ్వడానికి రైతులు అమాయకులా? ఇరవై ఏళ్ళుగా మా కుటుంబం రైస్ బిజినెస్‌లో లేము, ఎగుమతులు మాత్రం చేస్తున్నాము. కాకినాడ పోర్ట్ నుంచి ఎగుమతి అవుతున్న రైస్లో 90శాతం బయట రాష్ట్రాలు నుండి వస్తుందని ద్వారంపూడి అన్నారు. ముందు అసలు మేం ఏం చేస్తున్నామో తెలుసుకో.. ఇష్టమొచ్చినట్లు అవగాహన లేకుండా మాట్లాడకు పవన్ అంటూ ద్వారంపూడి సూచించారు.

వైసీపీపై పోరాడలేక బీజేపీపై నిందలా?

(మొదటిపేజీ తరువాయి)

ప్రకటనలు ఎందుకు ? అంటూ మండిపడ్డారు.. రాష్ట్రాల శాంతి భద్రతల్లో కేంద్రం జోక్యం చేసుకునే అవకాశం 2018-19 సమయంలోనే రాష్ట్రపతి పాలన వచ్చేది కాదా ? అని ప్రశ్నించిన ఆయన.. ఓ వైపు బీజేపీతో పొత్తు కోసం ప్రయత్నిస్తూ.. మరో వైపు పార్టీని దెబ్బ తీసే ప్రకటనలు ఎందుకు..? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. యూటర్నులతో ఏ మాత్రం విశ్వాసం లేని రాజకీయాలు చేసే పార్టీ టీడీపీ అని మండిపడ్డారు విష్ణువర్ధన్‌రెడ్డి.. చేతనైతే వైసీపీపై పోరాడాలని ప్రతీదానికి బీజేపీ ప్రస్తావన మానుకోవాలని తెలుగుదేశం పార్టీ ఏపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడికి సూచించారు. ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజును విమర్శించే నైతిక హక్కు అచ్చెన్నకు లేదన్నారు బీజేపీ ఏపీ ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి. కాగా, వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కలిసి వెళ్తే బాగుంటున్న వైఖరితో.. బీజేపీతో పొత్తు కోసం ప్రయత్నాలు సాగుతోన్న విషయం విదితమే. ఆ మధ్య ఢిల్లీ వెళ్లిన చంద్రబాబు.. కేంద్రహోంశాఖ మంత్రి అమిత్షాతో సమావేశం అయ్యారు.. ఆ తర్వాత జేపీ నడ్డా, అమిత్షా వరుసగా ఏపీలో పర్యటించడం.. అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని టార్గెట్ చేయడం.. చర్చగా మారిన విషయం విదితమే.

హైదరాబాద్ దాటితే ఏముంది..?

(మొదటిపేజీ తరువాయి)

పలుకుతోంది.. చంద్రబాబు అన్నట్లుగా ఆంధ్రాకు వెళ్లి వంద ఎకరాలు కొనుగోలు చేయవచ్చు. ఇంకా, నేను కలలుగన్న బంగారు తెలంగాణ సాకరమై తీరుతుంది అని వ్యాఖ్యానించారు సీఎం కేసీఆర్.. గతంలో ఏపీలో ఒక ఎకరం భూమి అమ్మితే తెలంగాణలో పది ఎకరాలు కొనవచ్చునని చంద్రబాబు చెప్పేవారని, ఇప్పుడు భూముల ధరల విషయంలో ఏపీ, తెలంగాణలో పరిస్థితి తారుమారైందన్న కేసీఆర్.. తెలంగాణలో గత కొన్నేళ్లలో భూముల ధరలు భారీగా పెరిగాయని, ఏపీలో తగ్గాయన్నారు. ఈ విషయాన్ని చంద్రబాబు స్వయంగా చెప్పారని, మంచి ప్రభుత్వం, అభివృద్ధ

జగనన్న సురక్షను ప్రజలకి చేరువ చేయాలి

- కమిషనర్ హరిత

తిరుపతి కార్పొరేషన్, జూన్ 22 మనం న్యూస్: జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలకు వివరించి, అర్హులైన ప్రజలకి లబ్ధి చేకూర్చాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత అన్నారు. జరగనున్న జగనన్న సురక్ష కార్యక్రమాలపై సచివాలయ సిబ్బందికి, వాలంటీర్లకు అవగాహన కల్పించే కార్యక్రమం గురువారం తిరుపతి ఎస్వి యూనివర్సిటీ ఆడిటోరియంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత మాట్లాడుతూ శుక్రవారం మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రారంభిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మనమందరం బాధ్యతగా తీసుకొని ప్రజలకు చేరువ

చేయాలన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశాన్ని వివరిస్తూ రాష్ట్ర మొత్తం రాష్ట్ర ప్రభుత్వం రకరకాల పథకాలు ఇస్తున్నప్పటికీ పథకాల కి అవసరమైన అటువంటి రకరకాల సర్టిఫికెట్స్ ప్రజల దగ్గర ఉండకపోవడం వలన కొంతమంది పథకాలకు అర్హులై ఉండి కూడా లబ్ది పొందలేక పోతున్నారని, ప్రతి మనిషికి, ప్రతి కుటుంబానికి అత్యంత ముఖ్యమైన సర్టిఫికెట్స్ అన్నీ కూడా ఉచితంగా ఇవ్వడం కోసం ఈ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం రూపొందించడం జరిగిందన్నారు. ప్రధానంగా 11 రకాల సేవలు, ధ్రువీకరణ పత్రాల జారీకి ఎలాంటి సర్వీసు చార్జీలు వసూలు చేయకూడదని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జూలై 1 నుంచి సచివాలయాల వారీగా ప్రత్యేక క్యాంపులు నిర్వహించనున్నామని అన్నారు, వాలంటీర్లతో పాటు సచివాలయాల సిబ్బంది ఈ నెల 24 నుంచే ఇంటింటికీ వెళ్లి ఈ కార్యక్రమం గురించి వివరించాలన్నారు. అంతేకాకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వివిధ రకాల వ్యక్తిగత ధ్రువీకరణ పత్రాల జారీకి వినతులను సేకరించాలన్నారు. క్యాంపుల నిర్వహణ సమయంలో వినతుల స్వీకరణ, పరిష్కారం కోసం రిజిస్ట్రేషన్, వెరిఫికేషన్, సర్వీసు రిక్వెస్టు డెస్కు వేర్వేరుగా ఏర్పాటు చేయాలన్నారు. ఏ రోజు ఏ సచివాలయం పరిధిలో క్యాంపు నిర్వహిస్తున్నారో ముందస్తుగా ఆయా ప్రాంత ప్రజలందరికీ తెలిసేలా పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రధానంగా కుల, నివాస ధ్రువీకరణ పత్రాలు, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, భూకొనుగోలు అనంతరం ఆన్లైన్లో నమోదు, ఆన్లైన్లో భూవివరాల నమోదులో మార్పులు చేర్పులు, వివాహ ధ్రువీకరణ పత్రం, ఫ్యామిలీ మెంబర్ సర్టి

ఫికెట్లు, ఆధార్కార్డులో మొబైల్ నంబర్ అప్డేట్, కొలు గుర్తింపు కార్డులు (సీసీఆర్సీ), కొత్తరేషన్ కార్డ్ లేదా రేషన్ కార్డ్ విభజన వంటి సేవలు సర్వీసు చార్జీలు లేకుండా అందించనున్నమని, రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ఎల్.డి.ఓ సుశీలా దేవి, తిరుపతి నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ సునీత, తిరుపతి అర్బన్ ఎమ్మార్వో వెంకటరమణ, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ రెవెన్యూ అధికారులు కె.ఎల్.వర్మ, సేతుమాధవ్, సుపర్డెంట్ పి.రవి, డిప్యూటీ తాసీల్దార్ అశోక్ రెడ్డి, ఆర్.ఐ.రామచంద్ర పాల్గొనగా, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని సచివాలయ వాలంటీర్లు, అడ్మిన్లు, ఎడ్యుకేషన్ సెక్రటరీలు, విఆర్వోలు పాల్గొన్నారు.

శ్రీవాణి ట్రస్ట్ నిధులతో తిరుపతి పెద్ద గంగమ్మ, వేసాలమ్మ ఆలయాలు అభివృద్ధి

తిరుపతిటౌన్,జూన్ 22,మనం న్యూస్: టీటీడీ శ్రీవాణి ట్రస్ట్ నిధులతోతిరుపతి తాళ్లపాక పెద్ద గంగమ్మ దేవాలయం, వేశాలమ్మ దేవాలయాలను అభివృద్ధి చేయనున్నట్లు తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి తెలిపారు...టిటిడి ఇంజినీరింగ్ అధికారులు నాగేశ్వర రావు, ప్రసాద్ లలో వెంట తోడుకొని గురువారం ఉదయం ఈ ఆలయాలను భూమన సందర్శించారు ఆలయాల్లో చేపట్టాల్సిన అభి వృద్ధి కార్యక్రమాల గురించి సూచనలు చేశారు. ఆధ్యాత్మిక నగరం తిరుపతిలో పురాతన కాలంలో వెలసిన వేషాలమ్మ ఆలయాన్ని 80, 90 లక్షల రూపాయల అంచనాలతో ఆధునీకరించడంతో పాటు, తాళ్ల పాక పెద్ద గంగమ్మ ఆలయాన్ని 60 లక్షల రూపాయలకు పైగా నిధు లతో పునర్ నిర్మించనున్నట్టు భూమన చెప్పారు. ఈ మేరకు టీటీడీ ఈవో ఏ వీ ధర్మారెడ్డిని తన అభ్యర్థన మేరకు స్పందిస్తూ శ్రీవాణి ట్రస్ట్ నిధులతో ఈ ఆలయాల అభివృద్ధి చేసేందుకు సానుకూలంగా స్పందిం చినట్టు తెలిపారు.సాధ్యమైనంత త్వరలో, అంటే నాలుగైదు నెలల వ్యవధిలోనే అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేయ సంకల్పించినట్టు భూమన వివరించారు. చీఫ్ ఇంజినీర్ నాగేశ్వర రావు ఈ మేరకు అంచనాలను వేసి, టెండర్ ప్రక్రియ పూర్తి చేయాలని సూచించిట్టు చెప్పారు. శ్రీవేంకటేశ్వర స్వామి దయ వల్ల అన్ని పనులూ సకాలంలో పూర్తి అవుతాయన్న ఆశాభావాన్ని భూమన వ్యక్తం చేశారు.

పశువులకు ఇన్సూరెన్స్ చేయించండి

- జిల్లా జెడి డాక్టర్ ప్రభాకర్

పూతలపట్టు , జూన్ ,మనం న్యూస్ : పూతలపట్టి పశువుల ఏరియా ఆసుపత్రి నందు జిల్లా పశువర్ధన శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ ప్రభాకర్ పశువుల ఇన్సూరెన్స్ పై పూతలపట్టు, పెనుమూరు మండలాల పశువైద్య డాక్టర్లతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పశువర్ధన శాఖ ఆదేశాల మేరకు పాడిపశువులకు ఇన్సూరెన్స్ చేయించాలని తెలిపారు. ప్రభుత్వం రైతులకు 80% సబ్సిడీతో ఇన్సూరెన్స్ చేయిస్తుందని పాడి రైతులకు ఈ విషయాన్ని తెలియజేయాలి అన్నారు. సంబంధిత రైతు భరోసా కేంద్రాల్లో ఉన్న పశువైద్య సిబ్బంది, వైద్యులు గ్రామాల పర్యటించి ఇన్సూరెన్స్ ను 100% ఇన్సూరెన్స్ పూర్తి చేయించాలన్నారు. పాడి రైతులకు పశువుల ఇన్సూరెన్స్ పై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీలు చంద్రశేఖర్, శ్వేతా రెడ్డి, పశు వైద్యులు నాగరాజు, దీపాని, పూతలపట్టు, పెనుమూరు పశువైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విజయవంతంగా ముగిసిన ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి సన్నాహక సదస్సు

- ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ

రామసముద్రం, జూన్ 22, మనం న్యూస్: చిత్తూరు జిల్లాలో గురువారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనంలో జరిగినటువంటి ఎమ్మార్పీఎస్ మరియు ఎంఎస్పి బలోపేత దిశగా మరియు జులై 3వ వారంలో హైదరాబాదులో 20 లక్షల మందితో జరిగే మహాసభను జయప్రదం చేయుట కొరకు, రాజ్యాధికార పోరాటానికి నాంది పలికే లక్ష్యంతో జరుగుతున్న ఈ సదస్సుకు కిందిస్థాయి నాయకులను మరియు కార్యకర్తలను సమాయత్తం చేయడానికి జరిగినటువంటి ఉమ్మడి చిత్తూరు జిల్లా సన్నాహక సదస్సుకు రామసముద్రం మండలం నుండి అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలోమండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు రాజేష్,ఉపాధ్యక్షుడు గంగాధర్, ఎంఎస్పి మండల ఇన్చార్జి కొండప్ప, విహెచ్పిఎస్ మండల అధ్యక్షుడు విశ్వనాథ్, గుండ్లపల్లి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీవాణి నిధులతో వెనుకబడిన ప్రాంతాల్లో టీటీడీ ఆలయాల నిర్మాణంపై పీఠాధిపతుల ప్రశంస

- రాజకీయ ప్రయోజనాల కోసం భక్తుల మనోభావాలను దెబ్బ తీయకండి
- 8.25 లక్షల మందికిపైగా భక్తులకు శ్రీవాణి ద్వారా దర్శనం
- టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి

తిరుమల,జూన్ 22, మనం న్యూస్: సనాతన హిందూ ధర్మప్రచారంలో భాగంగాగిరిజన, ఎస్సీ, మత్స్యకార, ఇతర వెనుకబడిన గ్రామాల్లో శ్రీవాణి ట్రస్టు నిధులతో టీటీడీ ఆలయాల నిర్మాణం, పురాతన ఆలయాల పునరుద్ధరణ చేయడం అభినందనీయమని పలువురు పీఠాధిపతులు, మఠాధిపతులు ప్రశంసించారు. టీటీడీ ధర్మప్రచారం కోసం ఏర్పాటు చేసిన శ్రీవాణి ట్రస్టుపై రాజకీయ ప్రయోజనాల కోసం దుష్ప్రచారం చేయకండని విశ్వహిందూ పరిషత్ సెంట్రల్ గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు శ్రీ రాఘవులు హెచ్చరించారు. తిరుమల అన్నమయ్య భవనంలో గురువారం టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డితో కలిసి వీరు మీడియా సమావేశం నిర్వహించి శ్రీవాణి ట్రస్టుపై కొందరు చేస్తున్న ఆరోపణలను ఖండించారు. ఈ సందర్భంగా శ్రీ రాఘవులు మాట్లాడుతూ సనాతన ధర్మంలో కీలకమైన దేవాలయం సమాజ సంక్షేమ కేంద్రమని చెప్పారు. పురాతన కాలంలో ఆలయం ధర్మశాల, వేదశాల, భోజనశాల, యోగశాల, వైద్యశాల, మల్లశాజీల, గోశాలగా ఏడు ప్రధాన బాధ్యతలను నిర్వహించేదని తెలిపారు. ప్రపంచ ప్రసిద్ధి చెందిన ధార్మిక సంస్థ టీటీడీపై నిరాధారమైన ఆరోపణలు చేయడం వల్ల కోట్లాది మంది భక్తుల మనోభావాలు, విశ్వాసం దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. తాము శ్రీవాణి ట్రస్టు అకౌంట్లను పరిశీలించామని, ఒక్క పైసా కూడా దుర్వినియోగమయ్యే అవకాశం లేదని చెప్పారు. ఎవరికైనా సందేహాలుంటే నేరుగా తిరుమలకు వచ్చి శ్రీవాణి ట్రస్టు రికార్డులను, అకౌంట్లను పరిశీలించి నివృత్తి చేసుకోవచ్చని తెలియజేశారు.అదేవిధంగా, శ్రీనివాసమంగాపురంలోని లలితా పీఠాధిపతి స్వస్వరూపానందగిరి స్వామి, కడపలోని బ్రహ్మంగారి మఠం మఠాధిపతి శ్రీ విరజానందస్వామి, హైదరాబాదుకు చెందిన శ్రీ హనుమత్ పీఠం పీఠాధిపతి దుర్గాప్రసాద స్వామి మాట్లాడుతూ శ్రీవాణి నిధులు దుర్వినియోగం అవుతున్నాయని వస్తున్న ఆరోపణలపై వాస్తవాలు తెలుసుకునేందుకు తిరుమలలో ఈవోను కలిశామన్నారు. శ్రీవాణి ట్రస్టు ద్వారా ఎంతమంది దర్శించుకున్నారు, ఎక్కడెక్కడ ఆలయాలు నిర్మాణం జరుగుతోంది, ట్రస్టు నిధు

లు ఏయే బ్యాంకుల్లో ఉన్నాయి, వడ్డీ ఎంత వచ్చింది తదితర వివరాలను ఈవో తెలియజేశారని చెప్పారు. ఈ వివరాలు పరిశీలించాక తమకు ఎంతో సంతోషం కలిగిందని, నిధులు దుర్వినియోగమయ్యే అవకాశమే లేదని తెలిపారు. వాస్తవాలు తెలుసుకోకుండా ఆరోపణలు చేస్తే హిందూ ధర్మం పట్ల భక్తుల విశ్వాసం సన్నగిల్లే ప్రమాదం ఉందన్నారు. హైదరాబాదుకు చెందిన సోలిస్ ఐకేర్ ఎండి రామాంజనేయులు మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలుగా సామాన్య భక్తుడిగా తిరుమల శ్రీవారిని దర్శించుకుంటున్నానని, శ్రీవాణి ద్వారా కూడా పలుమార్లు దర్శనానికి వెళ్లానని చెప్పారు. శ్రీవాణి ట్రస్టు అకౌంట్లను పరిశీలించాక తనకు ఉన్న సందేహాలన్నీ తొలగిపోయాయని, భక్తులు ఇస్తున్న విరాళాలతో వెనుకబడిన ప్రాంతాల్లో ఆలయాల నిర్మాణం జరుగుతోందని వివరించారు.టీటీడీ ఈ వో ఎవి.ధర్మారెడ్డి మాట్లాడుతూ శ్రీవాణి ట్రస్టు నిధుల వినియోగంపై భక్తులకు ఎవరికైనా సందేహాలుంటే నేరుగా టీటీడీని సంప్రదించి వివరాలు పొందవచ్చన్నారు. నిరాధారమైన ఆరోపణలను నమ్మవద్దని భక్తులకు విజ్ఞప్తి చేశారు. నాలుగేళ్లలో ఆన్లైన్, ఆఫ్లైన్ విధానంలో 8.25 లక్షల మంది శ్రీవాణి ట్రస్టు ద్వారా స్వామివారిని దర్శించుకున్నారని చెప్పారు. ఎన్నో నియమ నిబంధనల ప్రకారం ట్రస్టు ఏర్పాటు అవుతుందని, ఇంతమంది భక్తులకు రసీదులు ఇవ్వకపోతే మిన్నకుంటారా అని ప్రశ్నించారు. విరాళానికి, దర్శన టికెట్కు వేరువేరుగా రసీదులు వస్తాయని చెప్పారు. ఆరోపణలు చేసే ముందు వాస్తవాలను పూర్తిగా తెలుసుకోవాలని, లేనిపక్షంలో కోట్లాది మంది భక్తులు విశ్వాసం దెబ్బతింటుందని అన్నారు.మీడియా సమావేశంలో విహెచ్పి, ఆర్ఎస్ఎస్, పతంజలి సంస్థల ప్రతినిధులు శ్రీధర్ రావు, మురళి, దీపక్ రెడ్డి, శ్రీనివాస్, సుబ్బన్న,సురేష్, కుమారస్వామి, టీటీడీ విజివో బాలిరెడ్డి, క్యాటరింగ్ ప్రత్యేకాధికారి శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

దళిత యువకుడిపై దాడి

- పాత్రికేయులను ఆశ్రయించిన బాధితుడు

ములకలచెరువు, జూన్ 22, మనం న్యూస్ : దళిత యువకుడిపై దాడి, పోలీసు కానిస్టేబుల్ ప్రత్యక్ష సాక్షి, శరీరమంతా భయంకరమైన రక్త గాయాలు, పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినా దాడి చేసిన వారిపై కేసు నమోదు కానీ, చర్యలు గాని తీసుకోలేదంటూ బాధితుడు బుధవారం బాధిత యువకుడు పత్రికలకు గోడు విన్నవించుకున్నాడు. బాధితుడి సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి. ములకలచెరువు మండల కేంద్రంలోని దళిత కులానికి చెందిన శ్రీపతి (35) ములకలచెరువు నల్లగుట్టలో నివాసం ఉంటున్న షేక్ బాబా జాన్(30) ఇద్దరు స్నేహితులు. వీరిద్దరి మధ్య గత కొద్ది రోజులుగా విభేదాలు మొదలయ్యాయి. అయితే ఈనెల 16వ తేదీ శుక్రవారం ములకలచెరువు లో మోటార్ సైకిల్ పై మధ్యాహ్నం శ్రీపతి ఇంటికి వెళుతుండగా, కాపు కాసిన బాబాజాన్, అతని మిత్రుడు కదిరి రోడ్డు లోపల షాదీ మహల్ వద్ద శ్రీపతి ద్విచక్ర వాహనాన్ని ఆపి కట్టెలతో దాడి చేశారు. శ్రీపతి వెంటనే పోలీస్ స్టేషన్ కు ఫోన్ చేసి తనపై దాడి జరుగుతోందని ఫోన్ ద్వారా సమాచారం అందించాడు. పోలీస్ స్టేషన్లో ఉన్న కుమార్ కానిస్టేబుల్ ద్విచక్ర వాహనంలో సంఘటన స్థలానికి చేరుకొని, వారిని పోలీస్ స్టేషన్కు తీసుకెళ్లాడు. శరీరంపై రక్త గాయాలతో ఉన్న శ్రీపతిని ములకలచెరువు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యశాలలో చికిత్స నిమిత్తం మరుసటి రోజు శనివారం ఉదయం ములకలచెరువు పోలీస్ స్టేషన్ లో బాబాజాన్, అతని మిత్రుడు నవాజులు తనపై అత్యాయత్నం చేశారంటూ, వీరి వల్ల నాకు

ప్రాణహాని ఉందని, చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశాడు. అయితే తనపై దాడి జరిగి ఐదు రోజులు గడుస్తున్నా తనపై దాడి చేసిన వారి పై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోలేదని, పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు బుధవారం పత్రికా విలేకరులకు తెలిపాడు. తనపై దాడి జరిగినా, ప్రత్యక్ష సాక్షిగా పోలీసు కాని స్టేబుల్ ఉన్నా, తన శరీరంపై విపరీతమైన గాయాలు ఉన్నా, ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్న రసీదులున్నా తనకు న్యాయం జరగలేదని బాడితుడు వాపోయాడు. తల్లపై దాడి జరిగినప్పుడు వెంటనే పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వకపోతే, కానిస్టేబుల్ దాడిని ఆపకుండా ఉంటే తన ప్రాణాలు పోయేవని, దళితు డైనందునే తనకు వెంటనే న్యాయం జరగడంలేదని, ఈ విషయంపై జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేయనున్నట్లు బాధిత యువకుడు తెలిపాడు.ఎస్సై గాయత్రి వివరణ ఈ సంఘటనపై తమకు ఎలాంటి ఫిర్యాదు రాలేదు. లిఖిత పూర్వకంగా ఫిర్యాదు వచ్చిన వెంటనే చర్యలు తీసుకుంటాననీ ఎస్ఐ గాయత్రి తెలిపారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ

చంద్రగిరి, జూన్ 22, మనం న్యూస్ : చంద్రగిరి మండలం అగరాల గ్రామానికి చెందిన తూకాకుల సోమశేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులకు 6 లక్షల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి పంపిణీ చేశారు. సోమశేఖర్ రెడ్డి అనారోగ్యంతో బాధ పడుతుండగా ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సిఫార్సు మేరకు చెక్కును మంజూరు చేసారు. చెక్కు పంపిణీ చేసిన వారిలో సర్పంచ్ అగరాల భాస్కర్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ట్రాక్టర్‌ను ఢీకొన్న కారు

- ప్రమాదంలో ఏడుగురికి గాయాలు
- ఒకరి పరిస్థితి విషమం

పాకాల, జూన్ 22, మనం న్యూస్: తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం నేంద్రగుంట వద్ద ట్రాక్టర్ ను కారు ఢీకొనడంతో జరిగిన ప్రమాదంలో ఒకరి పరిస్థితి విషమంగా ఉండగా, ఏడుమందికి తీవ్ర గాయాల పాలయ్యారు.గాయపడిన వారిని 108లో తిరుపతి రుయాకు తరలించారు సంఘటన స్థలాన్ని పాకాల పోలీసులు పరిశీలించి,సిఐ ఓబులేసు ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కారు పాకాల నుంచి పెనుమూరుకి వెళుతుండగా,ట్రాక్టర్ గాదంకి నుండి దామలచెరువుకు మామిడికాయల లోడుతో వస్తుండగా నేంద్రగుంట వద్ద ప్రమాదం చోటుచేసుకుంది.కారులో వస్తున్న కిరణ్(45) పరిస్థితి విషమంగా ఉంది.ట్రాక్టర్ డ్రైవర్ ఈశ్వర్ బాబు కు(50)తీవ్ర గాయాలు కాగా,ట్రాక్టర్ తోట్టి పై ప్రయాణిస్తున్న ఏడుగురు కూలీలకు గాయాలు అయ్యాయి.వీరిని తిరుపతి రుయా హాస్పిటల్ కు 108 లో తరలించారు.

కాంగ్రెస్ పార్టీ చిత్తూరు జిల్లా యువత అధ్యక్షుడిగా బి.కేశవరాజు నియామకం

శాంతిపురం, జూన్ 22, మనం న్యూస్: చిత్తూర్ జిల్లాలో జరిగిన కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సమావేశంలో కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండలం అబకలదొడ్డి గ్రామ పంచాయతీ వెదురుగుట్టపల్లి గ్రామానికి చెందిన బి కేశవరాజు ను కాంగ్రెస్ పార్టీ జిల్లా యువత అధ్యక్షుడిగా పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు ప్రకటించారు. కేశవరాజు మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నాకు అప్పగించిన ఈ బాధ్యతను పార్టీ అభివృద్ధి కోసం ఎల్లవేళలా పనిచేస్తానని ఈ అవకాశం కల్పించిన పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రామారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్, రాకేష్ రెడ్డి, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ భాస్కర్ పాల్గొన్నారు.

10వ రోజు కొనసాగిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పాదయాత్ర

పాకాల, జూన్ 22,మనం న్యూస్:పాకాల మండలం లో 10 వ రోజు తిరుపతి రూరల్ ఎంపీపీ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి గడప గడపకు పాదయాత్ర లో బాగంగా ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాల ద్వారా ఆయా కుటుంబాలకు చేసిన లబ్ధిని తెలియజేస్తూ బుక్ లెట్ లను ప్రజలకు అందజేశారు.ఆయా గ్రామాలలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చేసిన అభివృద్ధిని వివరించారు.అమ్మగారిపల్లి, కంబాలమిట్ట, బి.అర్ పల్లి గ్రామాలలో మోహిత్ రెడ్డి పాదయాత్ర కొనసాగించారు.

సిసిఎల్ ఫుడ్ అండ్ బెవరేజేస్ ప్రైవేట్ లిమిటెడ్ ఇన్‌స్టంట్ కాఫీ ప్లాంట్‌కు సీఎం శంకుస్థాపన

- సిసిఎల్ ఫుడ్ అండ్ బెవరేజేస్ ప్రైవేట్ లిమిటెడ్ ఇంస్టంట్ కాఫీ ప్లాంట్‌తో యువతకు ఉపాధి
- కలెక్టర్

తిరుపతి, జూన్ 22, మన, న్యూస్: రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు ప్రోత్సహిస్తూ సింగిల్ డెస్క్ విధానంలో అవసరమైన అన్ని అనుమతులు త్వరితగతిన మంజూరు చేస్తూ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు పెద్ద ఎత్తున కల్పిస్తూ రాష్ట్రంను అభివృద్ధి పథంలో నడిపిస్తూ అహర్నిశలు

కృషి చేస్తున్నామని పరిశ్రమల స్థాపనకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో అన్ని విధాలా అనుకూల పరిస్థితులు ఉన్నాయని తెలుపుతూ, నేడు సిసిఎల్ ఫుడ్ అండ్ బెవరేజేస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలం కువ్వకొల్లి గ్రామంలోని కాంటినెంటల్ కాఫీ పార్క్ లోని ఇన్స్టంట్ కాఫీ తయారీ యూనిట్ కు తాడేపల్లి సి ఎం క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్ విధానంలో శిలాఫలకం శంఖుస్థాపన చేసి ఈ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని, ప్లాంట్ యాజమాన్యానికి మనస్ఫూర్తిగా అభినందలు తెలియజేస్తున్నాననీ ఆం.ప్ర రాష్ట్ర ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. గురువారం ఉదయం సిసిఎల్ (కాంటినెంటల్ కాఫీ లిమిటెడ్) ఫుడ్ అండ్ బెవరేజేస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలం కువ్వకొల్లి గ్రామంలోని ఏటా 16000 ఎంటిఎస్ తయారీ సామర్థ్యం గల కాంటినెంటల్ ఇన్స్టంట్ కాఫీ తయారీ యూనిట్ ను సిఎం క్యాంపు కార్యాలయం నుండి వర్చువల్ విధానంలో రాష్ట్ర ముఖ్యమంత్రి శిలా ఫలకం ఆవిష్కరించి శంఖు స్థాపన చేయగా ఈ కార్యక్రమంలో తిరుపతి ఎంపీ ఎం. గురుమూర్తి మరియు సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సిఎం క్యాంపు కార్యాలయం నుండి పాల్గొన్నారు. సిసిఎల్ ప్లాంట్ నుండి జిల్లా కలెక్టర్ కే వెంకట రమణ రెడ్డి, కంపెనీ ప్రతినిధులు జీఎం రామారావు, ప్లాంట్ హెడ్ సెజ్ సూర్య అచ్యుత రావు, ప్లాంట్ హెడ్ సర్వేశ్వర రావు ఈఓయ, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ప్రతాప్ రెడ్డి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి దశరథ రామి రెడ్డి, ఆర్డీఓ సూళ్లూరుపేట చంద్రముని, కువ్వకొల్లి సర్పంచ్ చంద్రయ్య తదితరులతో కలిసి పాలొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో కాంటినెంటల్ ఇన్స్టంట్ కాఫీ ఫ్యాక్టరీ రూ.400 కోట్ల పెట్టుబడితో ఏటా 16వేల మెట్రిక్ టన్నుల తయారీ కెపాసిటీతో ఈ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తున్నారని, ప్రత్యక్షంగా, పరోక్షంగా ఇందులో 400 మందికి ఉద్యోగ కల్పన కానున్నదని, ఈ ప్లాంట్ యాజమాన్యానికి మనస్ఫూర్తిగా అభినందలు తెలియజేస్తున్నానని, ఎప్పుడైనా ఏ సమస్య ఉన్న ఒక్క ఫోన్ కాల్ తో పారిశ్రామిక వేత్తలకు అందుబాటులో ఉంటామని తెలిపారు.జిల్లా కలెక్టర్ సిసిఎల్ ఇన్స్టంట్ కాఫీ ప్లాంట్ ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలుపుతూ జిల్లా యంత్రాంగం నుండి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని, రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమలను ప్రోత్సహిస్తోందని, తిరుపతి జిల్లాలో పరిశ్రమల స్థాపనకు అన్ని విధాలా అనుకూల వాతావరణం, రవాణా ఇతర సౌకర్యాలు ఉన్నాయని ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు మరింత ముందుకు రావాలని ఆకాంక్షించారు.

ఎన్‌సిసి కార్యక్రమాలకు టీటీడీ సహాయం

తిరుపతి(టీటీడీ), జూన్ 22, మనం న్యూస్: టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాఠశాలలు, కళాశాలల విద్యార్థుల ఎన్.సి.సి కార్యక్రమాలకు టీటీడీ సొంత నిధులతో సహాయం చేయాలని నిర్ణయించింది. డీఈవో డాక్టర్ భాస్కర్ రెడ్డి చొరవతో జెఈవో శ్రీమతి సదా భార్గవి ప్రతిపాదన మేరకు ఈవో శ్రీ ఎవి.ధర్మారెడ్డి ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు.ఈ నిర్ణయం వల్ల పేద విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుంది. ఈ సందర్భంగా డిఈవో డాక్టర్ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఎన్.సి.సి ఆఫీసర్లు ఉదయ్, రవి, రమేష్, సీనియర్ క్యాడెట్లు గురువారం జేఈవో శ్రీమతి సదా భార్గవిని తిరుపతిలోని పరిపాలన భవనంలో కలసి కృతజ్ఞతలు తెలియజేశారు..

కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

- జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా జేఏసీ వినతి

తిరుపతి, జూన్ 22, మనం న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వంలో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు,ఉపాధ్యాయులు, కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని స్థానిక రుయా హాస్పిటల్ నుంచి జగనన్నకు చెబుదాం కార్యక్రమంకు టోల్ ఫ్రీ నెంబర్ 1902 ద్వారా ముఖ్యమంత్రికి విన్నవించుకున్నట్లు జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు లోకేష్ బాబు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష హోదాలో ఉన్నప్పుడు పాదయాత్రలో ఇచ్చిన హామీ ప్రకారము కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనము ఇస్తానన్న హామీని వెంటనే అమలు పరచాలని కోరడం జరిగిందన్నారు. అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు పూర్తయినప్పటికీ ఇచ్చిన హామీలను తీర్చకపోవడం చాలా బాధాకరమైన విషయమని ఆవేదన వ్యక్తం చేశారు.వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం మాట తప్పడు మడం తిప్పడు అన్న నమ్మకంతో ఇన్ని రోజులు ఎదురు చూసామన్నారు.ఇప్పటికీ స మస్యలు పరిష్కారం కాకపోవడంతో జగనన్నకు చెబుదాం కార్య క్ర మం ద్వారా సమస్యలను విన్నవించుకోవడం జరిగిందని లోకేష్ బా బు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఎం జేఏసీ నాయకులు కరుణ, జావీదా,సల్మా,దామోదరం తదితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రతలకు ప్రథమ ప్రాధాన్యత

- సిఐ రాజశేఖర్

చంద్రగిరి, జూన్ 22, మనం న్యూస్ : చంద్రగిరి మండల పరిధిలో శాంతి భద్రతలకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు సిఐ కె రాజశేఖర్ చెప్పారు. చంద్రగిరిలో విధులు నిర్వహిస్తున్న సిఐ ఓబులేసు బదిలీపై పాకాల కు వెళ్లగా పాకాల నుంచి రాజశేఖర్ చంద్రగిరికి సిఐగా వచ్చారు. నూతన సిఐగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంఘిక చైతన్యం తేవటానికి కృషి చేయనున్నట్లు తెలిపారు. అసాంఘిక కార్యకలాపాల కు పాల్పడితే ఎంతటి వారినైనా వదిలిపెట్టే ప్రసక్తి ఉండదన్నారు. మండలంలో ఫ్రెండ్లీ పోలీసింగ్ ను అమలు చేయనున్నట్లు వివరించారు. నేరాల తీవ్రతను తగ్గించడానికి అన్ని వర్గాల సహాయ సహకారాలు తీసుకుంటా నని తెలిపారు. ప్రజలు ఏ సమయంలోనైనా తమకు అవసరమైతే రావచ్చును అన్నారు. చంద్రగిరి మండలాన్ని నేర రహిత మండలం గా తీ ర్చిదిద్దడానికి అందరూ కలిసి పనిచేద్దాం అన్నారు. ఈ సంద ర్భంగా ఎస్సులు వంశీధర్, హిమబిందు, రవీంద్రనాథ్ ,సిబ్బంది సిఐ కి అపూర్వ స్వాగతం పలికారు. సిబ్బందిని పేరుపేరునా పరిచయం చేసుకున్నారు.

స్కూటర్‌ని ఢీకొన్న కారు

- ఒకరు మృతి

చంద్రగిరి, జూన్ 22, మనం న్యూస్ : స్కూటర్ ని కారు ఢీకొనడంతో ఒకరు మృతి చెందిన సంఘటన గురువారం పూతలపట్టు నాయుడుపేట జాతీయ రహదారిలో చంద్రగిరి మండలం ముంగిలిపట్టు వద్ద చోటుచేసుకుంది. ఎస్ఐ హిమ బిందు తెలిపిన వివరాల మేరకు ఇలా ఉన్నాయి. చంద్రగిరి మండలం పనపాకం సమీపంలోని తూర్పుపల్లి గ్రామానికి చెందిన లోకేష్ (35) వ్యక్తిగత పనుల నిమిత్తం ఇంటి నుంచి చంద్రగిరికి వెళుతుండగా ముంగిలి పట్టు వద్ద ఎదురుగా తిరుపతి నుంచి చితూరు వైపుకు వెళ్తున్న కారు ఢీకొన్నది.ఈ ప్రమాదం లో లోకేష్ కి తీవ్ర గాయాలతో అక్కడిక్కడే మృతి చెందాడు. మృతుడికి భా ర్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.మృతుడు మస్కట్ నుంచి మూడు నెలల ముందు స్వగ్రామానికి వచ్చి నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.మృత్యు వాత పడటంతో కుటుంబం శోక సము ద్రంలో మునిగి పోయింది. లోకేష్ భౌతిక కాయంకి పంచానా మా నిమిత్తం తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. ఎస్ఐ హిమబిందు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

చతుర్వేద హవనం నిర్వహణకు విస్తృత ఏర్పాట్లు

- అధికారులకు ఈవో ఎవి ధర్మారెడ్డి ఆదేశం

తిరుపతి(టీటీడీ), జూన్ 22, మనం న్యూస్: లోక కల్యాణార్థం టీటీడీ పరిపాలన భవనంలోని మైదానంలో జూన్ 29వ తేదీ నుండి జూలై 5వ తేదీ వరకు శ్రీనివాస చతుర్వేద హవనం నిర్వహణకు విస్తృత ఏర్పాట్లు చేయాలని ఈవో ఎవి ధర్మారెడ్డి అధికారులను ఆదేశించారు. టీటీడీ పరిపాలన భవనంలో గురువారం ఆయన అధికారులతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ,శ్రీనివాస చతుర్వేద హవనం కార్యక్రమాన్ని టీటీడీ గతంలో విశాఖపట్నం,కోవూరులో నిర్వహించినట్లు తెలిపారు.మొదటిసారిగా తిరుపతిలో ఏడు రోజులపాటు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అన్ని విభాగాలు సమన్వ యంతో పని చేయాలని ఆదేశించారు.వేదాలు ఎలా ఉద్భవించా యి, వే దాల విశిష్టత, వేదాలు మానవ జీవన విధానానికి ఏ విధంగా తోడ్పడతా యనే అంశాలపై ప్రముఖ పండితులతో ప్రవచన కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుండి 32 మంది రుత్విక్కులు ఈ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహిస్తారని తెలిపారు. మైదానాన్ని ఆధ్యాత్మిక వాతావరణం ఉట్టిపడేలా తీర్చిదిద్దాలని అధికారు లకు శ్రీ ధర్మారెడ్డి సూచించారు. ఉదయం హోమ కార్యక్రమాలు, సాయం త్రం అన్నమాచార్య ప్రాజెక్టు, దాస సాహిత్య ప్రాజెక్టు కళాకారులతో భక్తి సంగీత కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకునేలా ఉండాలన్నారు. మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ చరిత్ర ప్రవచన కార్యక్రమాలు నిర్వహించనున్న ట్లు తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తులు వీక్షించేందుకు వీలుగా ఈ కార్యక్రమాన్ని ఎస్వీబీసీలో ప్రత్యక్ష ప్రసారం చేయనున్నట్లు తెలిపారు.చతుర్వేద హవనం కార్యక్రమాలు ఇలా జూన్ 29 నుండి జులై 5

వ తేదీ వరకు రోజు ఉదయం 8నుండి మధ్యాహ్నం 1 గంట వరకు చతుర్వేద హవనం.అన్ని వేదాల్లోని మంత్రాలు పఠిస్తూ హోమము – సాయంత్రం 4 నుండి 6 గంటల వరకు చతుర్వేద మంత్ర పారాయణం – సాయంత్రం 6 గంటల నుండి సంగీత, నృత్య కార్యక్రమాలు, ప్రవచనాలు ఉంటాయి.– ప్రతి రోజు ఉదయం కార్యక్రమానికి వచ్చే భక్తులతో కూడా సంకల్పం చెప్పిస్తారు. జేఈవోలు శ్రీమతి సదా భార్గవి, వీరబ్రహ్మం , వేద విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణి సదాశివమూర్తి, సీఏఓ శేష శైలేంద్ర, సీఈ నాగేశ్వరరావు, విజిఓ మనోహర్, పిఆర్ఓ డా.రవి, డిపిపి ప్రోగ్రాం ఆఫీసర్ రాజగోపాలరావు, డి పిపి కార్యదర్శి శ్రీనివాసులు ,అదనపు ఆరోగ్యాధికారి డాక్టర్ సునీల్ , ఎస్వీ ఉన్నత వేదాధ్యయన సంస్థ ప్రత్యేకాధికారి విభీషణ శర్మ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

శ్రీకాంత్ గాజుల ఫౌండేషన్ ఆధ్వర్యంలో మదనపల్లి క్రికెట్ లీగ్

మదనపల్లి, జూన్ 22, మనం న్యూస్ : గ్రామీణ ప్రాంత యువకుల ప్రతిభను వెలికి తీసి తగిన అవకాశాలు కల్పించి వారి లక్ష్యాలను సాధించుటకు అవకాశం కల్పించాలని ఉద్దేశంతో శ్రీకాంత్ గాజుల ఫౌండేషన్ ఆధ్వర్యంలో జూలై నెలలో మునుపెన్నడూ లేని విధంగా మదనపల్లి లో ఫ్లడ్ లైట్స్ వెలుతురులో టెన్నిస్ బాల్ క్రికెట్ లీగ్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మదనపల్లిలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ పై టోర్నమెంటుకు ఎటువంటి ప్రవేశరుసుం లేకుండా అత్యంత భారీ వ్యయంతో ఫ్లడ్ లైట్ వెలుతురులో ఉచితంగా క్రికెట్ లీగ్ ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ లీగ్ ను మూడు రోజులు నిర్వహిస్తారు.లీగ్ మ్యాచ్ లు జరిగేటప్పుడు వివిధ మీడియాలో లైవ్ కూడా ఇవ్వబడుతుందని తెలిపారు. ఈ లీగ్ కు సంబంధించిన ప్రోమోను కూడా నిర్వాహకులు విడుదల చేశారు. పూర్తి

వివరాలు త్వరలో తెలియపరుస్తామని నిర్వాహకులు తెలిపారు. పై కార్యక్ర మంలో మదనపల్లి క్రికెట్ లీగ్ నిర్వా హకులు జి.శ్రీధర్ కుమార్, భరత్ కుమార్ నరేష్, చంద్రశేఖర్ (శేకి), రామకృష్ణ, మమకర్, కిరణ్ కుమార్, సాయి శేఖర్ రెడ్డి, ఉదయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

పరంపవే నూతన టెక్నాలజీ రోడ్ల ఏర్పాటుపై సమీక్షించిన కమిషనర్

తిరుపతి కార్పొరేషన్, జూన్ 22, మనం న్యూస్: తక్కువ ఖర్చు, ఉష్ణోగ్రతను తగ్గించి, భూమిలోకి నీరు వెంటనే ఇంకిపోయేలా పరంపవే అనే నూతన టెక్నాలజీతో నగరంలో రోడ్లు ఏర్పాటు చేసేందుకు తిరుపతి ఐ.ఐ.టి ప్రతినిధులు, ఇంజినీరింగ్ అధికారులతో కమిషనర్ శ్రీమతి హరిత ఐఏఎస్ సమీక్షించారు. గురువారం సాయంత్రం నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్, ఐ ఐ టి ప్రతి నిధులతో కమిషనర్ శ్రీమతి హరిత ఐఏఎస్, డిప్యూటీ మేయర్ శ్రీ అభినయ రెడ్డి సమీక్షించారు. ఈ సందర్భంగా తిరుపతి ఐ ఐ టి నుండి వచ్చిన అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కృష్ణ ప్రపూర్ణ బిలిగిరి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా క్షుణ్ణంగా వివరించారు. నూతన టెక్నాలజీ తో ఏర్పాటు చేసే రోడ్లు తక్కువ ఖర్చుతో పూర్తి చేయవచ్చునని తెలిపారు. అలాగే రోడ్డుపైన పడ్డ వర్షపు నీరు వెంటనే భూమిలోకి ఇంకిపోతుంది. మామూలు రోడ్ల కన్నా 20శాతం ఉష్ణోగ్రత తగ్గుతుందని తెలిపారు. ఎక్కువ కాలం మన్నిక ఉంటుందని తెలిపారు. ట్రైల్ రన్ గా నగరంలో ఒక రోడ్డు ఏర్పాటు చేసి పరిశీలిస్తామని కమిషనర్ అధికారుల కు తెలిపారు. సమావేశంలో కార్పొరేటర్ రామస్వామి వెంకటేశ్వర్లు, అద నపు

కమిషనర్ సునీత, సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, ముని సిపల్ ఇంజినీర్లు చంద్రశేఖర్, వెంకట్రామి రెడ్డి, డి.సి.పీ.శ్రీనివాసులు రె డ్డి, ఏ సి పి. బాల సుబ్రమణ్యం, డి. ఈ.లు ఉన్నారు.

రాష్ట్ర పాలఏకరి కార్పొరేషన్ చైర్మన్‌కు సన్మానం

బంగారుపాళ్యం, జూన్ 22, మనం న్యూస్: రాష్ట్ర పాల ఏకిరి కార్పొరేషన్ చైర్మన్ ఎం బి కుమార్ రాజాను బంగారుపాళ్యం మండల వన్నెకుల క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పాలయకరి కార్పొరేషన్ చైర్మన్ ఎంబి కుమార్ రాజా మాట్లాడుతూ 56 కులాలకు కార్పొరేషన్లు నియమించి బీసీలకు గుర్తింపు తెచ్చారని కావున బి.సెలందరూ ఒక్కటిగా ఉండి 2024లో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని మరల గెలిపించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల క్షత్రియ సంఘం సభ్యులు సురేష్,బిస్లరీ కుమార్, ఉపేంద్ర ,కృష్ణయ్య, సుబ్రహ్మణ్యం,యోగరాజ్ తదితరులు పాల్గొన్నారు

యువగళంలో లోకేష్‌తో సుధీర్ రెడ్డి

శ్రీకాళహస్తి, జూన్ 22, మనం న్యూస్: తిరుపతి జిల్లా వేంకటగిరి నియోజకవర్గం లో నారా లోకేష్ యువగళం పాదయాత్ర గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా నారా లోకేష్ పాదయాత్రలో శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి బొజ్జల సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఆయనతోపాటు పాదయాత్ర చేశారు. సుధీర్ రెడ్డి తో పాటు శ్రీకాళహస్తి టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలలో పోషణ అభియాన్ ప్రోగ్రాం కార్యక్రమం

కుప్పం, జూన్ 22, మనం న్యూస్ : కుప్ప మున్సిపాలిటీకి సంబంధించిషాహి గార్మెంట్స్ సహకారంతో సేవ్ థి చిల్డ్రన్ సంస్థ ఆధ్వర్యంలోకుప్పం పరిధిలోని 20 అంగన్వాడీ కేంద్రాలలో పోషణ అభియాన్ప్రోగ్రాం లో పని చేస్తున్న అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, ఏ ఎన్ ఎంలకి అవగాహన కార్యక్రమం సిడిపిఓ నిర్వహించారు,ఈ కార్యక్రమంలో గర్భవతులకు మరియు పిల్లలకు పౌష్టికఆహారాన్ని సక్రమంగా తీసుకోవటం వలన కలిగే ఉపయోగాలుమరియు అనీమియా, శిశు మరణాలు తగ్గించటానికితీసుకోవలసిన జాగ్రత్తలు గురించి చెప్పటం జరిగింది. కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపి ఓ అరుణ శ్రీ మహేష్ కుమార్, దేవేంద్రప్ప, జ్యోతి, మన్సూర్,దనుంజయతది తరులు పాల్గొన్నారు.

క్రిబ్కో గ్రీన్ ఎనర్జీ పరిశ్రమకు శిలాఫలకం ఆవిష్కరణ

- ఫలించిన తిరుపతి ఎంపీ గురుమూర్తి కృషి
- క్రిబ్కో గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ వర్చువల్‌గా శిలాఫలకం ఆవిష్కరించిన సీఎం జగన్మోహనరెడ్డి
- ప్లాంట్ ఏర్పాటుకు పలుమార్లు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలతో వరుస సంప్రదింపుల ఫలితం నేడు శంకుస్థాపన
- గ్లోబల్ సమ్మిట్ లోని ఒప్పందాల్లో రూ.1,425 కోట్ల పెట్టుబడులు సాకారం అయ్యాయి
- వందల మందికి పైగా ఉద్యోగాలు

తిరుపతి, జూన్ 22, మనం న్యూస్ : తిరుపతి పార్లమెంట్ పరిధి సర్వేపల్లి నియోజకవర్గం ఇండస్ట్రియల్ పార్కులో రూ.610 కోట్ల పెట్టుబడితో 1000 మందికి ఉద్యోగాలు రోజుకు 500 కిలోలీటర్ల బయో ఇథనాల్ తయారీ ఉప ఉత్పత్తిగా ఏడాదికి 64వేల టన్నుల కార్బన్ డయాక్సైడ్, 4వేల టన్నుల డ్రైడ్ డిస్టిలరీ గ్రెయిన్స్ లక్ష్యంగా క్రిబ్కో గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ నిర్మించ తలపెట్టిన బయో ఇథనాల్ తయారీ ప్లాంటు నిర్మాణ పనులను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్గా శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి, సీఎస్ డాక్టర్ కె ఎస్ జవహర్ రెడ్డి, పరిశ్రమలశాఖ స్పెషల్ సీఎస్ కరికాల వలవెన్, వ్యవసాయం, సహకార శాఖ ముఖ్య కార్యదర్శి చిరంజీవి చౌదరి, పరిశ్రమలశాఖ జాయింట్ డైరెక్టర్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.ఈ బయో ఇథనాల్ ప్లాంట్ వలన పరిసర ప్రాంతాల లోని రెండు జిల్లాల రైతులకు ఉపయుక్తంగా ఉంటుందని ఎంపీ గురుమూర్తి అన్నారు. ముఖ్యంగా విరిగిన బియ్యం, రంగు మారిన బియ్యం, పాడైపోయిన బియ్యం నుంచి బయో ఇథనాల్ తయారీ చేస్తారని ఆయన అన్నారు.వరిని సాగుచేస్తున్న రైతులకు అత్యంత ఉపయోగకరంగా ఉంటుందని అలాగే మొక్కజొన్న ను వినియోగించుకుని రోజుకు మరో 160 కిలోలీటర్ల డిస్టలరీ తయారీ బై ప్రొడక్ట్గా డ్రైడ్ డిస్టిలరీస్ గ్రెయిన్స్ తయారీ చేస్తారని ఆయన అన్నారు. ఈ ప్లాంట్ త్వరితగతిన పూర్తయి రైతులకు అందుబాటులోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేసారు.నెల్లూరు జిల్లాలోనే రూ. 315 కోట్లతో విశ్వసముద్ర బయో ఎనర్జీ ప్లాంట్ రోజుకు 200 కిలోలీటర్ల కెపాసిటీతో ఈ ప్లాంట్ నెలకొల్పనున్నారు. దీనివల్ల 500 మందికి ప్రత్యక్షంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయి అన్నారు. ఈ ప్రాజెక్టు కూడా మరో 18 నెలల్లో అందుబాటులోకి వస్తుందని తెలియజేసారు.అలాగే రూ.400 కోట్ల పెట్టుబడితో ఏటా 16వేల టన్నుల కెపాసిటీతో తిరుపతి జిల్లాలో కాంటినెంటిల్ కాఫీ కూడా ఫ్యాక్టరీ ఏర్పాటు చేయనున్నారని ప్రత్యక్షంగా, పరోక్షంగా 400 మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలియజేసారు. క్రిబ్ కో స్థాపనకు అనుమతులు పొందేందుకు సహకరించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, కేంద్ర మంత్రి భగవంత్ ఖుభా మరియు సహచర ఎంపిలకు, రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి ధన్యవాదములు తెలియ జేసారు.

ఈనెల 26 చిత్తూరులో బిజెపి భారీ బహిరంగ సభకు తరలి రండి

- బిజెపి ఇంచార్జ్ పురుషోత్తమ నాయుడు

చంద్రగిరి, జూన్ 22, మనం న్యూస్ : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తొమ్మిది సంవత్సరాల పరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఈనెల 26న చిత్తూరులో బిజెపి బహిరంగ సభ విజయవంతం చేయాలని బిజెపి చంద్రగిరి ఇంచార్జ్ మేడసాని పురుషోత్తం నాయుడు అన్నారు. గురువారం స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో నియోజవర్గ స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి చిత్తూరు జిల్లా పార్లమెంటు ఇంచార్జ్ రఘురామిరెడ్డి మరియు చిత్తూరు జిల్లా అధ్యక్షులు మైందల రామచంద్రుడు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఇందులో భాగంగా వారు మాట్లాడు నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తెలిసే విధంగా ప్రచారం చేసి సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి గెలిపించి, మోడీని ప్రధానమంత్రిని చేద్దాం అని బిజెపి నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. మేడసాని పురుషోత్తం నాయుడు మాట్లాడుతూ ఈనెల 26వ తేదీన చిత్తూరులో జరుగు భారీ బహిరంగ సభను విజయవంతం చేసే దిశగా ప్రతి మండల అధ్యక్షులు మరియు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంటు అభ్యర్థి జయరాం, రాష్ట్ర మహిళా మోర్చా కార్యవర్గ సభ్యురాలు మరియు చిత్తూరు జిల్లా మహిళా మోర్చా ఇంచార్జ్ మేడసాని అన్నపూర్ణ, రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు వెంకటాద్రి నాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు నాగభూషణ్ రెడ్డి, మరియు ప్రభాకర్ నాయుడు, జిల్లా ఓబీసీ కార్యదర్శి వెంకటేష్ యాదవ్, జిల్లా ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు మురళి, తిరుపతి రూరల్ మండల అధ్యక్షులు విజయకుమార్, రామచంద్రపురం మండల అధ్యక్షులు జనార్ధన్, పాకాల మండల ఇంచార్జ్ నరేంద్ర, చిన్నగొట్టు గల్లు మండల ఇంచార్జ్ కృష్ణయ్య, యర్రావారిపాలెం మండల ఇంచార్జ్ వెంకటరెడ్డి, చంద్రగిరి మహిళా మోర్చా అధ్యక్షురాలు ముని లక్ష్మమ్మ, రామచంద్రపురం మండల కిషన్ మోర్చా అధ్యక్షులు సుబ్రహ్మణ్యం యాదవ్, శంకర్ రెడ్డి, మనోహర్, గోపీనాథ్, మల్లికార్జున్, నవీన్ రత్నా కర్, శర్మ తదితరులు పాల్గొన్నారు.

సమయం లేదు... సమరానికి సిద్ధం కావాలి

- ఓటర్లు జాబితా పరిశీలనపై దృష్టి పెట్టాలి
- మేనిఫెస్టోలో పథకాలు అంశాలు
- బూత్ కన్వీనర్లు, క్లస్టర్ ఇన్‌చార్జిలతో సమావేశంలో పులివర్తి సుధారెడ్డి

చంద్రగిరి జూన్ 22 మనం న్యూస్ : అసెంబ్లీ ఎన్నికలకు ఎక్కువ సమయం లేదని బూత్ కన్వీనర్లు, క్లస్టర్ ఇన్చార్జ్లు ఓటర్లు జాబితా పరిశీలనపై దృష్టి కేంద్రీకరించాలని తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంట్ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి పేర్కొన్నారు. గురువారం చంద్రగిరి మండలం పరిధిలోని చిన్నరామాపురం పంచాయితీలో తెలుగుదేశం పార్టీ నాయకుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పులివర్తి సుధారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న 9 నెలల కాలం పార్టీకి అత్యంత కీలకమని, అలసత్వం వీడి పక్కా ప్రణాళికతో పని చేయాలని సూచించారు.ముఖ్యంగా ఓటర్ల జాబితా పరిశీలన , పార్టీ కార్యక్రమాల నిర్వహణ, నాయకుల పనితీరుపై ప్రధానంగా చర్చించారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతంపై తీసుకోవాల్సిన చర్యలపై ఆయా నాయకులకు దిశానిర్దేశం చేశారు. నాలుగేళ్ల పాలనలో వైకాపా ప్రభుత్వ వైఫల్యాలు ప్రజలకు వివరించాలని, ప్రజల సమస్యలను పూర్తిగా గాలికి వదిలేసిన అంశాలను అలాగే మన అధినేత నారా చంద్రబాబు నాయుడు మహానాడు లో ఇచ్చిన హామీలు, మేనిఫెస్టో అంశాలు ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలన్నారు. కలిసికట్టుగా సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీటీడీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు, తదితరులు,పాల్గొన్నారు.

వేడుకగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

చంద్రగిరి,జూన్ 22, మనం న్యూస్: చంద్రగిరి మండలంలోని శ్రీనివాసమంగాపురంలో కొలువు తీరి వున్న శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో గురువారం వేడుకగా కోయిల్ ఆళ్వార్ తిరు మంజనం నిర్వహించారు. జూన్ 24 నుండి 26వ తేదీ వరకు జరగనున్న సాక్షాత్కార వైభవోత్సవా లను పురస్కరించుకుని ఈ ఆలయ శుద్ధి కార్యక్రమం చేపట్టారు. తెల్లవారు జామున సుప్రభాత సేవతో స్వామివారిని మేల్కొలిపి తోమాలసేవ, కొలువు, పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఉదయం 6 నుండి 11.30 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేపట్టారు. ఇందులో భాగంగా ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అన్ని వస్తువులను నీటితో శుద్ధి చేశారు. అనంతరం నామకోపు,శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం,గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర జలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. మధ్యాహ్నం 12.30 గంటల నుండి భక్తులను దర్శనానికి అనుమతించారు. సాక్షాత్కార వైభవోత్సవాల్లో భాగంగా జూన్ 24న పెద్దశేష వాహనం, జూన్ 25న హనుమంత వాహనం, జూన్ 26న గరుడ వాహనంపై స్వామివారు రాత్రి 7 నుండి 8 గంటల వరకు ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులను కటాక్షించ నున్నారు.కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం సందర్భంగా తిరుపతికి చెందిన భక్తుడు నరసింహులు స్వామివారికి రూ.18 వేలు విలువగల కురాళాలు, పరదాలు విరాళంగా అందించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక శ్రేణి డిప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గురుమూర్తి, సూపరింటెండెంట్ టి.వెంకటస్వామి, టెంపుల్ అధికారి కిరణ్ కుమార్ రెడ్డి, ఆర్జితం అధికారి అనంబట్టు ధనశేఖర్,అర్చకులు నారాయణ దీక్షితులు సిబ్బంది, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సామరస్యంగా బక్రీద్‌ను జరుపుకోండి

వెల్దుర్తి, జూన్ 22, (మనం న్యూస్) : రాబోయే బక్రీద్ పండుగను పురస్కరించుకొని స్థానిక వెల్దుర్తి పట్టణంలోని సిఐ కార్యాలయం నందు ముస్లిం మత పెద్దలతో సీఐ యుగంధర్, ఎస్సై పి.చంద్రశేఖర్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ, ఎస్సై మాట్లాడుతూ బక్రీద్ పండుగను హిందూ ముస్లింలు ప్రతి ఒక్కరు సోదరా భావంతో సామరస్యంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి ఒక్క ముస్లిం, హిందూ సోదరులు తమ వ్యక్తిగత బాధ్యతగా వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

సేవా ధృక్పథాన్ని చాటిన విజయ్ అభిమానులు

కుప్పం, జూన్ 22, మనం న్యూస్ : కుప్ప మున్సిపాలిటీకి సంబంధించి వడ్డిపల్లి గ్రామానికి చెందిన అభిమానులుతమిళనాడు సినిమా సూపర్ స్టార్ హీరో విజయ్ పుట్టినరోజు సందర్భంగా గురువారం అభిమానులు పెద్ద ఎత్తున సేవా ధృక్పథాన్ని చాటారు. శెట్టిపల్లిలోని విక్టరీ బోర్డింగ్ స్కూల్ లో అన్నదాన కార్యక్రమం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి పిల్లలకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పొన్నువెల్, శ్యామ్, జీవ, పరమ అశోక్, సంతోష్, భువనేశ్వర్, జోసెఫ్, నాగరాజు, రాజ, కృష్ణ మూర్తి, విఘ్నేష్, సుదీప్ తదితరులు పాల్గొన్నారు.

దత్తాత్రేయస్వామివారికి విశేష పూజలు

శ్రీశైలం, జూన్ 22, (మనం న్యూస్) : లోకకల్యాణంకోసం దేవస్థానం గురువారం ఆలయ ప్రాంగణంలోని త్రిఫలవక్షం క్రింద నెలకొని ఉన్న శ్రీ దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలను నిర్వహిం చింది. ప్రతి గురువారం దేవస్థాన సేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది. ఈ పూజాకార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతి పూజను జరిపించబడింది. ఆ తరువాత దత్తాత్రేయస్వామివారికి పంచామృత అభిషేకం, విశేషపూజలు నిర్వహించబడ్డాయి. లోకోద్ధరణకోసమై బ్రహ్మ,విష్ణు, మహేశ్వరులు ఒకే స్వరూపములో దత్తాత్రేయునిగా అవతరించారు. అందుకే త్రిమూర్తి స్వరూపునిగా దత్తాత్రేయుడు ప్రసిద్ధుడు. కాగా శ్రీశైలక్షేత్రానికి దత్తాత్రేయుల వారికి ఎంతో దగ్గర సంబంధం ఉంది. ఆలయ ప్రాంగణంలోని త్రిఫలవక్షం క్రింద దత్తాత్రేయులవారు తపస్సు చేశారని, అందుకే ఈ వక్షానికి దత్తాత్రేయ వక్షమని పేరు. కాగా దత్తాత్రేయస్వామి వారు కలియుగంలో గోదావరి తీరాన పిఠాపురంలో శ్రీపాదవల్లభునిగా జన్మించారు. వీరు ఒకసారి శ్రీశైలక్షేత్రంలోనే చాతుర్మాస్య వ్రతాన్ని ఆచరించినట్లుగా గురుచరిత్రలో, చెప్పబడింది. కాగా శ్రీపాదవల్లభుడు తమ శిష్యులకు ఆయా తీర్థక్షేత్రాల మహిమావిశేషాలను పేర్కొనే సందర్భంలో కూడా శ్రీశైలాన్ని పలుసార్లు ప్రస్తావించారు. శ్రీపాదవల్లభుల జన్మ తరువాత మహారాష్ట్రలోని కరంజనగరములో నసింహసరస్వతి స్వామిగా దత్తాత్రేయస్వామివారు జన్మించారు. వీరు ఒకసారి మహాశివరాత్రి రోజున శ్రీశైలమల్లికార్జునుని సేవించినట్లుగా గురుచరిత్ర చెబుతోంది. నసింహ సరస్వతి వారు తమ అవతార సమాప్తిని శ్రీశైలంలోని పాతాళగంగలోనే చేశారు. కలియుగ ప్రభావం రోజు రోజుకు ఎక్కువకావడముతో నసింహసరస్వతీస్వామి అదృశ్య రూపములో ఉండి తన భక్తులను రక్షించాలని నిర్ణయించారు. దాంతో భౌతికదేహాన్ని త్యజించేందుకు నలుగురు శిష్యులతో కలిసి శ్రీశైలానికి వచ్చారు. శ్రీశైలంలోని కదళీవనం దగ్గర తమ శిష్యులు చూస్తుండగానే నసింహస రస్వతిస్వామివారు అరటి ఆకులతో చేసిన ఒక ఆసనంపై కూర్చోని, కృష్ణానదిలో ప్రవేశించి, కొంతదూరం ఆ అరటిఆకులపైనే పయనిస్తూ అదృశ్యమైనట్లు గురుచరిత్ర చెబుతోంది.

వనన్నేకుల క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర పాలఏకరి కార్పొరేషన్ చైర్మన్‌కు సన్మానం

బంగారుపాళ్యం, జూన్ 22, మనం న్యూస్: రాష్ట్ర పాల ఏకిరి కార్పొరేషన్ చైర్మన్ ఎం బి కుమార్ రాజాను బంగారుపాళ్యం మండల వన్నెకుల క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పాలయకరి కార్పొరేషన్ చైర్మన్ ఎంబి కుమార్ రాజా మాట్లాడుతూ 56 కులాలకు కార్పొరేషన్లు నియమించి బీసీలకు గుర్తింపు తెచ్చారని కావున బి.సెలందరూ ఒక్కటిగా ఉండి 2024లో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని మరల గెలిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల క్షత్రియ సంఘం సభ్యులు సురేష్, బిస్లరీ కుమార్, ఉపేంద్ర, కృష్ణయ్య, సుబ్రహ్మణ్యం,యోగరాజ్ తదితరులు పాల్గొన్నారు

బాలలను పనుల్లో పెట్టుకుంటే కఠిన చర్యలు

జూపాడు బంగ్లా, జూన్ 22, (మనం న్యూస్) : బాల కార్మికులను పనుల్లో పెట్టుకుంటే చర్యలు తప్పవని నందికొట్కూరు సహాయ కార్మిక అధికారి వెంకటేశ్వర్లు అన్నారు ఆయన కార్మిక అధికార బందంతో కలిసి గురువారం జూపాడు బంగ్లా మండల కేంద్రంలోని కిరాణం దుకాణం టెల్లు మెకానిక్ షెడ్ల లో సైకిల్ షాప్ లో చికెన్ సెంటర్లో మటన్ సెంటర్లలో ఉండే బాల కార్మికులను గుర్తించేందుకు తనిఖీ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో బాలలను పనిలో పెట్టుకోరాదని బాలలను పనిలో పెట్టుకుంటే చట్టరీతమైన చర్యలను తీసుకుంటామని అదేవిధంగా ఎవరైనా పనులలో పెట్టుకుని ఉండి పని చేపిస్తే తమకు సమాచారం ఇవ్వాలన్నారు ఈ కార్యక్రమంలో డోన్ సహాయ కార్మిక అధికారి నీలిమ సంధ్య బనగానపల్లి సహాయ కార్మిక అధికారి శోభారాణి పోలీస్ వారు తదితరులు పాల్గొన్నారు.

నారా లోకేష్‌ను కలసిన యస్ సి వి నాయుడు

శ్రీకాళహస్తి, జూన్ 22, మనం న్యూస్: శ్రీకాళహస్తి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే యస్ సి వి నాయుడు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబును మర్యాద పూర్వకంగా కలిశారు.తిరుపతి జిల్లా వెంకటగిరి నియోజకవర్గంలో నిర్వహిస్తున్న యువగళం పాదయాత్రలో నారా లోకేష్‌ను అయన ఆయన కుమారుడు దిలీప్, సత్రవాడ మునిరామయ్య, ఆయన కుమారుడు ప్రవీణ్ లు కలిశారు, యస్ సివికి మునిరామయ్యకు లోకేష్ బాబు టీడీపీ కండువా కప్పి స్వాగతించారు. ఇటీవలే వీరు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలసి టీడీపీ లో చేరడానికి చర్చించిన విషయం తెలిసిందే. కార్యక్రమం లో గురుదసరధన్, దయనాయుడులు పాల్గొన్నారు.

కామాంధుడిని శిక్షించాలని అత్యాచార బాలిక తలిదండ్రుల ఆత్మహత్యాయత్నం

గోనెగండ్ల, జూన్ 22, (మనం న్యూస్) : గోనెగండ్ల మండలం గంజహళ్ళి గ్రామంలో ఉద్రిక్తత నెలకొంది. గంజిహళ్లి గ్రామానికి చెందిన బడే సాహెబ్ ఉరఫ్ కొప్పోడు గత రెండురోజుల క్రితం (జూన్ 19) న మైనర్ బాలికపై లైంగిక దాడి చేసిన విషయం తెలిసిందే, అయితే సదరు పోలీసులు వెంటనే నిందితుని అదుపులోకి తీసుకోవడం జరిగింది. కాని బాలిక తల్లిదండ్రులు నిందితుడికి శిక్ష పడలేదని తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. ఇంత వరకు అతనిపై ఎలాంటి చర్య తీసుకున్నారు, ఏ సెక్షన్ కింద అరెస్ట్ చేశారని కూడా మాకు చెప్పడం లేదని మేము ఎస్ ఐ ని అడిగితే మీకు న్యాయం చేస్తాము, సిఐ వస్తాడు, డీఎస్పి వస్తాడని అంటున్నారు కానీ ఇంతవరకు మాకు న్యాయం జరగలేదని మేము కలెక్టర్ దగ్గరికి వెళ్లి కంప్లైంట్ చేస్తామని వెళుతుంటే పోలీసులు అడ్డుకున్నారని అందుకే మాకు న్యాయం జరగడం లేదని ఒంటిపై పెట్రోల్ పోసుకొని పెట్రోలు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేశారు. బాలిక తల్లి అపస్మారకస్థితిలోకి వెళ్లడం తో దీన్ని గమనించిన గ్రామస్తులు పోలీసులు వాళ్ళని అడ్డుకొని హాస్పటల్‌కి తరలించడం జరిగింది. గ్రామస్తులు మీడియాతో మాట్లాడుతూ లైంగిక దాడి జరిగిన బాలికకు ఎలాంటి న్యాయం జరగలేదని. న్యాయం జరగకపోతే జిల్లా కలెక్టర్.జిల్లా ఎస్పీ ఆఫీస్ ముందు ధర్నా చేస్తామని గ్రామస్తులు హెచ్చరించారు.

క్రీడాకారుల జీవితాల్లో వెలుగులు నింపుదాం

- క్రీడా సంస్థ సిఈఓ రమణ
- ఘనంగా ఒలింపిక్ డే రన్
- క్రీడా స్ఫూర్తితో ఒలింపిక్ దినోత్సవ వేడుకలు

కర్నూలు సిటీ, జూన్ 22, మనం న్యూస్ : క్రీడాకారుల జీవితాల్లో వెలుగులు నింపుదాం, అని జిల్లా క్రీడా సంస్థ సి. ఈ. ఓ రమణ అన్నారు. సంవత్సరానికి ఒక సారి జరిగే ఒలింపిక్ దినోత్సవ పరుగులో గురువారం, క్రీడా కాంతులతో, కర్నూల్ నగర కూడళ్లు క్రీడా జ్యోతుల దేదీప్యమనంగా వెలిగాయి, కర్నూల్‌లో ఒలింపిక్ దినోత్సవాని ఘనంగా నిర్వహించారు. జిల్లా ఒలింపిక్ సంఘం, జిల్లా క్రీడా శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఒలింపిక్ దినోత్సావం జరిగింది . కర్నూలులోని ఐదు కూడళ ఆయిన స్టేడియం, వన్ టౌన్ పోలీస్ స్టేషన్, చెన్నంమ్మ సర్కిల్లో, బీటీ కాలేజీ, బీ. కాంప్ నుండి క్రీడా జ్యోతులను చేతపట్టుకుని నగర వీధుల గుండా క్రీడాకారులు పరుగు తీశారు. ఒలింపిక్ చైర్మన్ కెయి ప్రభాకర్, టిజి భారత్, స్టేడియంలో ప్రారంభించగా, నగర మేయర్ బి వై రామయ్య , వైస్ వి మోహన్ రెడ్డి , బీటీ కాలేజి దగ్గర ప్రారంభించారు అలాగ చెన్నమ్మ సర్కిల్ లో యోగ సంఘం రాష్ట్ర చైర్మన్ జిల్లా ప్రైవేట్ విద్య సంస్థల అధ్యక్షుడు బి వాసుదేవయ్య, యం.ఈ ఓ శ్రీనివాసులు వన్ టౌన్ కదిలి లో సిఐ నాగ శేఖర్ ప్రరిమబించారు. ఎ పి వైస్ పి రెండోవ పాతలంలో డి వైస్ పి మహబూబ్ బాషా, ఆర్ ఐ కష్ణ మూర్తి , ఆర్ వైస్ ఐ రామాంజనేయులు ప్రారంభించారు. ఐదు కూడళ్లలో నుండి రాజవిహార్ చేరుకున్నారు అంతరం 5 జ్యోతులతో మౌర్యా ఇన్ మీదుగా స్టేడియం చేరుకున్నారు. కార్యక్రమంలో, నగర మేయర్ బీ వై రామయ్య, కర్నూల్ యం పి సంజీవ్ కుమార్ , ఒలింపిక్ చైర్మన్ ప్రభాకర్ , మాజీ ఎమ్మెల్యే ఎస్. వి మోహన్ రెడ్డి , పాల్గొన్నారు. చిన్నారులకు ఆటలు ముద్దు సెల్ఫోన్ వొద్దు అనే నినాదం మేయర్ రామయ్య ఉద్బోధించారు, మోహన్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో క్రీడాకారులకు, సైంటిస్ట్‌లకు ఉన్న గుర్తింపు యవరకి ఉండదు అన్నారు. యం పి సంజీవ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రాథమిక దశ నుండె క్రీడాల ను సాధన చేయలని తప్పక మంచి గుర్తింపు వొస్తుందన్నారు. క్రీడలకు ప్రభుత్వం పెద్ద పీట వసిందిఅని అన్నారు. క్రీడా శాఖ సి ఈ ఓ రమణ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల పట్ల ఆకర్షితులై క్రీడా సాధన చేసినప్పుడే క్రీడా వుతీర్ణత శాతం పెరిగి ఒలింపిక్ లో భారత్ కు పతకాలు వొస్తాయన్నారు. కార్యక్రమంలో ఒలింపిక్ సీఈఓ పి.విజయ కుమార్, అధ్యక్షుడు జగదీశ్ కుమార్ కార్యదర్శి శ్రీనివాసులు, కార్యనిర్వకాహా కార్యదర్శి పి.సునీల్ కుమార్, ఉపాధ్యాయులు గంగాధర్ గౌడ్, కబడ్డి రాజశేఖర్, శుభకర్, డా శంకర్ శర్మ, శమంతక మణి, పాల్గొన్నారు. మోంటిస్సోరి, స్కేటింగ్, విద్యార్థుల, శిల్పా చేసిన నత్య ప్రదర్శన చూపరులకు కనువిందు చేసాయి, వారం రోజుల పాటు నిర్వహించిన క్రీడల బహుమతులను విద్యార్థుల కు అతిథులు అందజెశారు , కార్యక్రమంలో సాప్ కోఆర్డినేటర్ శ్రీనాథ్, హాండ్ బాల్ జిల్లా కార్యదర్శి రుద్ర రెడ్డి, తెక్వండో జిల్లా కార్యదర్శి శోభన్ బాబు , వాలీ బాల్ కార్యదర్శి మోహమ్మద్ షరీఫ్, యోగా కార్యదర్శి అవినాష్ శెట్టి, బీ కాంప్ ఫూట్ బాల్ క్లబ్ సభ్యులు పాల్ విజయ్ కుమార్, సాఫ్ట్ బాల్ కార్యదర్శి విజయ్ కుమార్, ఏ పి వైస్ పి పోలిసులు తదితరులు పాల్గొని జయప్రదం చేశారు.

మోడల్ స్కూల్ ప్రవేశాలకు దరఖాస్తులు

గడివేముల, జూన్ 22, (మనం న్యూస్) : గడివేముల మండల పరిధిలోని బొల్లారం రోడ్ లో గల ఉన్న మోడల్ స్కూల్ నందు వివిధ కారణాల చేత ఖాళీ అయిన 7,8,9 తరగతుల విద్యార్థుల భర్తీకి ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ శైలజ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖాళీ అయిన విద్యార్థుల స్థానంలో భర్తీ చేయాలని పాఠశాల విద్యాశాఖ నుండి ''అదేశాలు వచ్చాయని, విద్యాశాఖ ఉత్తర్వుల మేరకు 7,8,9 తరగతుల ప్రవేశానికి దరఖాస్తులను ఆఫ్ లైన్ లో ఈ నెల 22వ తేదీ నుండి 26వ తేదీన వరకు పాఠశాల పని సమయంలో సంప్రదించాలని, పరీక్ష రుసుము ఎస్సి, ఎస్టీ లకు రూ. 100/-లు, బిసి, ఓసి లకు రూ.150/- చెల్లించి దరఖాస్తులు సమర్పించాలని, ప్రవేశ పరీక్ష 28 వ తేదీన ఉదయం 10 గంటల నుండి 11 వరకు ఉంటుందని, మెరిట్ ఆధారంగా పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థుల అడ్మిషన్లు 29 వ తేదీన పాఠశాల నోటీసు బోర్డు నందు అతికిస్తామని, నిర్ణీత గడువు ముగిసిన తర్వాత వచ్చిన దరఖాస్తులను తిరస్కరిస్తామని, విద్యార్థులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ శైలజతెలిపారు.

58 వ రోజుకు చేరిన జల దీక్ష

- సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలి
- సీపీఐ జిల్లా నాయకులు రమేష్ బాబు

జూపాడుబంగ్లా, జూన్ 22, (మనం న్యూస్) : మండ్లెం, తంగేడంచ, భాస్కరపురం గ్రామాల మధ్యలో ఉన్న ఐదువేల ఎకరాల మెట్టభూములకు కష్ణా జలాలు అందించేందుకు ప్రత్యేక ఎత్తిపోతల పథకాన్ని ఏర్పాటు చేయాలని సిపిఐ జిల్లా నాయకులు ఎం. రమేష్ బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మల్లెం గ్రామంలో జరుగుతున్న జలదీక్ష 58వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ గత 50 రోజులుగా రైతులు తిని తినక అర్ధాకలితో దీక్షలు చేస్తుంటే అధికార యంత్రాంగం పాలకులు చూస్తూ చూడనట్లు వ్యవహరిస్తూ నిర్లక్ష్య వ్యవహరించడం తగదు అన్నారు. తక్షణమే ఈ ప్రాంతం అభివద్ధి చెందాలంటే కష్ణ జలలు అందించాలని వారు డిమాండ్ చేశారు. ఈ ప్రాంత అభివద్ధిపై సమగ్ర పోరాటానికి సిద్ధపడతామన్నారు తక్షణమే రైతులు చేస్తున్న పోరాటానికి స్పందించి న్యాయం చేయాలని లేని పక్షంలో పోరాటాన్ని ఉదతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతుల సురేష్ ప్రసాద్,రాజు తదితరులు పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ అసిస్టెంట్ల చేత పనుల పురోగతిని తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేయించండి

- ఆన్లైన్ నమోదుకు ఫిజికల్ పురోగతి నందు వ్యత్యాసం ఉండకూడదు
- జూన్ 30 చివరి నాటికి రన్నింగ్ వాటర్, కిచెన్ షేడ్స్, టాయ్లెట్స్ పూర్తి చేయండి
- శుక్రవారం సాయంత్రం నాటికి పెండింగ్ ఉన్న పనులను ఆర్డబ్ల్యూఎస్ ఏఈ లు
- తప్పనిసరిగా పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ డా.జి.సృజన

కర్నూలు ప్రతినిధి, జూన్ 22, మనం న్యూస్ : ఇంజనీరింగ్ అసిస్టెంట్ల చేత పనుల పురోగతిని తప్పనిసరిగా ఆన్లైన్ నందు నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ డా.జి. సృజన ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో విద్యా శాఖ, మన బడి నాడు-నేడు పనుల పురోగతిపై జిల్లా స్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ జిల్లా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మన బడి నాడు-నేడు పనులకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ అందులో పెండింగ్ ఉన్న పనులను ప్రణాళిక వేసుకొని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పూర్తి అయిన పనులను ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో తప్పనిసరిగా ఆన్లైన్ నందు నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా స్థాయి, మండల స్థాయి అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. తరగతి గదుల మరమ్మత్తులు 651 పాఠశాలకు మంజూరు కాగా, 624 వాటిని భౌతికంగా పూర్తి చేశామని, వాటిలో 503 మాత్రమే ఆన్లైన్ నమోదు చేశారని, విద్యుదీకరణ పనులకు సంబంధించి 676 పాఠశాలకు మంజూరు కాగా, 627 వాటిని భౌతికంగా పూర్తి చేశామని, వాటిలో 519 మాత్రమే ఆన్లైన్ నమోదు చేశారని, టాయిలెట్లకు సంబంధించి 532 పాఠశాలకు మంజూరు కాగా, 427 వాటిని భౌతికంగా పూర్తి చేశామని, వాటిలో 266 మాత్రమే ఆన్లైన్ నమోదు చేశారని, టాయిలెట్ల విత్ రన్నింగ్ వాటర్ కు సంబంధించి 685 పాఠశాలకు మంజూరు కాగా, 418 వాటిని భౌతికంగా పూర్తి చేశామని, వాటిలో 144 మాత్రమే ఆన్లైన్ నమోదు చేశారని, కిచెన్ షేడ్స్ కు సంబంధించి 515 పాఠశాలకు మంజూరు కాగా, 312 వాటిని భౌతికంగా పూర్తి చేశామని, వాటిలో 162 మాత్రమే ఆన్లైన్ నమోదు చేశారని, భౌతికంగా పూర్తి అయిన ప్రతి ఒక్కటి ఆన్లైన్ నందు అప్డేట్ చేయాలన్నారు. ఆర్డబ్ల్యూఎస్ కు సంబంధించి ఎక్కువ శాతం పనుల పెండింగ్ పై అస్పరి, ఓర్వకల్లు, హాలహార్వీ, గోనేగండ్ల మండలాలు ఉన్నాయని సదరు ఏఈలను రేపు సాయంత్రం నాటికి పెండింగ్ ఉన్న అన్ని పనులు పూర్తి చేయకపోతే కఠిన చర్యలు తప్పవన్నారు. పాఠశాలలో పనులు నిర్వహిస్తూ ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీలలో ఎక్కువ శాతం ఆర్డబ్ల్యూఎస్ వారి దగ్గరే పెండింగ్ ఉన్నాయని వాటిని త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈని కలెక్టర్ ఆదేశించారు. ఏపీఈడబ్ల్యుఐడీసీకి సంబంధించి కోడుమూరులో పెండింగ్ ఉన్న తరగతి మరమ్మత్తులు, విద్యుదీకరణ తదితర పనులను పూర్తి చేయాలని ఏఈని కలెక్టర్ ఆదేశిస్తూ, అదే విధంగా పెండింగ్ ఉన్న పనులను సోమవారం నాటికి పూర్తి చేయాలని ఏపీఈడబ్ల్యుఐడీసీ ఈఈ ని కలెక్టర్ ఆదేశించారు. పంచాయతీ రాజ్, సర్వశిక్షా అభియాన్ కు సంబంధించి పెండింగ్ ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జూన్ 30వ తేది నాటికి పాఠశాలలో త్రాగు నీరు, టాయ్లెట్ విత్ రన్నింగ్ వాటర్, కిచెన్ షేడ్స్ పూర్తి చేయాలన్నారు. భౌతిక పురోగతి, ఆన్లైన్ నివేదికలో ఎటువంటి తేడా లేకుండా ఉండాలన్నారు. ఫేజ్-2 పాఠశాలకు సంబంధించి పెండింగ్ ఉన్న ప్రతిపాదనలను త్వరితగతిన సిద్ధం చేయాలని ఇంజినీరింగ్ అసిస్టెంట్, ఏఈలకు కలెక్టర్ సూచించారు. మండలాల వారీగా పాఠశాలలో ఏర్పాటు చేయాల్సిన వాటి కోసం ప్రధానోపాధ్యాయులు సంసిద్ధత తెలపాల్సి ఉందని అందులో ఇంగ్లీష్ ల్యాబ్ కోసం టీవి, త్రాగు నీరు తదితర వివరాలను ఆన్లైన్ నందు నమోదు చేయడంతో పాటు అందుకు సంబంధించిన ప్రతిపాదనలు కూడా అంచనా వేయాలన్నారు. నాడు-నేడులో భాగంగా నిర్మిస్తున్న అంగన్వాడీ కేంద్రాలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రతి వారం నిర్మాణంలో పురోగతి సాధించాలన్నారు. అందులో సమగ్రశిక్ష 31, పంచాయతీ రాజ్ 17, ఆర్డబ్ల్యూఎస్ 16, ఏపీఈడబ్ల్యుఐడీసీ 16, పిహెచ్ఈడి 1 మొత్తం 81 అంగన్వాడీ లను త్వరితగతిన నిర్మించే చర్యలు తీసుకోవాలన్నారు. ఇది వరకే నిర్వహిస్తున్న అంగన్వాడీ కేంద్రాలకు చాలా వరకు టాయ్లెట్స్ లేవని వాటిని కూడా నిర్మించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలు పూర్తి అయిన వాటికి త్వరితగతిన నీటి సదుపాయం కల్పించాలని ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈకి కలెక్టర్ సూచించారు. టాయ్లెట్ల నిర్మాణం కోసం సొంత భవనాలకు వెంటనే అనుమతులు మంజూరు చేయడంతో పాటు అద్దె రహిత భవనాలకు కూడా నిర్మించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అందుకు గాను సంబంధిత శాఖల సమన్వయంతో పూర్తి చేయాలన్నారు. జగనన్న విద్యా కానుకకు సంబంధించి జిల్లాకు 2,92,955 కిట్లు మంజూరు అయ్యాయని, వాటిలో ఇప్పటి వరకు రెండు లక్షల మేరకు భౌతికంగా పంపిణీ చేయడం జరిగిందని, ఇందుకు గాను విద్యార్థుల బయోమెట్రిక్ తీసుకోవాల్సి ఉంటుందని అందులో తక్కువ శాతం ఓర్వకల్లు 1.72శాతం, కర్నూలు 11.59శాతం తక్కువ పురోగతి సాధించారని పెండింగ్ ఉన్న శాతాన్ని రేపు సాయంత్రం నాటికి పూర్తి చేయాలని ఏంఈఓలను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో పిఓ ఎస్ఎస్ఏ వేణుగోపాల్, డిఈఓ రంగా రెడ్డి, పంచాయతీ రాజ్ ఎస్ఈ సుబ్రహ్మణ్యం, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ నాగేశ్వరరావు, ఏపీఈడబ్ల్యుఐడీసీ ఈ ఈ యం. లక్ష్మీనారాయణ, ఏడి సామ్యూల్ పాల్, ఈఈలు, డిఈలు, ఏఈ లు ఏంఈఓలు, ఏపిఏంలు తదితరులు పాల్గొన్నారు.

అపహరించిన బంగారం పట్టివేత

- సిఐ శ్రీరాములు

ప్యాపిలి, జూన్ 22, మనం న్యూస్ : చాగలమర్రి గ్రామానికి చెందిన దంపతులు విజయలక్ష్మి, భర్త మైలురి శ్రీనివాసులు ఇద్దరు ప్యాపిలి మండలంలోని జలదుర్గం గ్రామంలో ఈ నెల 1వ తేదీన జరిగిన వారి బంధువుల వివాహానికి హాజరయ్యారు. వివాహ వేడుకల్లో విజయలక్ష్మి బ్యాగ్ అపహరించినట్లు మైలూరి శ్రీనివాసులు జలదుర్గం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు ఎస్ఐ నరేష్ కేసు నమోదు చేసుకొని వారి సిబ్బంది తో దర్యాప్తు చేశారు. అందులో భాగంగా సిసి ఫుటేజ్ ఆధారంగా దొంగను గుర్తించి అరెస్టు చేశామని తెలిపారు. దొంగతనం చేసిన వ్యక్తి డోన్ పట్టణానికి చెందిన శ్రీరామ్ నగర్ కాలనీ లో ఉండే 15 సంవత్సరాల మైనర్ బాలుడుగా గుర్తించి అతనుండి పోయిన బంగారు వస్తువులన్ని యధాతధంగా స్వాధీనం చేసుకొని, ప్యాపిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీరాములు ఫిర్యాదు చేసిన మైలూర్ శ్రీనివాసులు కి అందజేసినట్లు తెలిపారు.

ఇళ్ళ నిర్మాణాలకు సంబంధించి స్టేజ్ కన్వర్షన్ మీద ప్రత్యేక దృష్టి పెట్టాలి

- టెలి కాన్ఫరెన్స్ లో అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా.జి.సృజన

కర్నూలు ప్రతినిధి, జూన్ 22, మనం న్యూస్ : ఇళ్ళ నిర్మాణాలకు సంబంధించి స్టేజ్ కన్వర్షన్ మీద ప్రత్యేక దష్టి పెట్టాలని హౌసింగ్ ఇంజనీర్ లను జిల్లా కలెక్టర్ డా.జి.సజన ఆదేశించారు. గురువారం ఎంపిడిఓలు, హౌసింగ్ ఇంజనీర్ లతో ఇళ్ళ నిర్మాణాల పురోగతి, ఉపాధి హామీ పనుల అమలు పై కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెలాఖరు నాటికి బిలో బేస్మెంట్ స్థాయి నుండి బేస్మెంట్ స్థాయికి అన్ని ఇళ్లు రావాలని కలెక్టర్ ఎంపిడివోలను ఆదేశించారు. అలాగే బేస్మెంట్ స్థాయి నుండి పూర్తిస్థాయికి కూడా పురోగతి చాలా తక్కువగా ఉందని, స్టేజ్ కన్వర్షన్ల మీద ప్రత్యేక దష్టి పెట్టాలని కలెక్టర్ హౌసింగ్ ఇంజనీర్ లను ఆదేశించారు థర్డ్ ఆప్షన్ ఇళ్ళ నిర్మాణాల పురోగతి కూడా తక్కువగానే ఉందని, శుక్రవారం ఈ అంశంపై టెలికాన్ఫరెన్స్ తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. బుధవారం నాడు బిబిఎల్ నుండి బిఎల్ స్టేజ్ కన్వర్షన్ పనులలో జీరో పురోగతి సాధించిన కర్నూలు రూరల్, హాలహర్వి, ఆలూరు, పెద్దకడబూరు, ఆదోని రూరల్, గూడూరు అర్బన్, కోడుమూరు ఎంపిడిఓ లతో మాట్లాడుతూ ఇచ్చిన లక్ష్యాలు తక్కువ ఉన్నప్పటికీ కూడా జీరో పురోగతి సాధించడం ఏంటని ఎంపిడిఓల మీద కలెక్టర్ అసంతప్తి వ్యక్తం చేస్తూ ఇచ్చిన లక్ష్యాలను సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత ఎంపిడిఓ లను కలెక్టర్ ఆదేశించారు. బేస్మెంట్ లెవెల్ స్థాయి నుండి కంప్లీషన్ స్థాయి వరకు ఏ ఒక రోజు కూడా జీరో పురోగతి ఉండకూడదని చెప్తున్నాప్పటికీ కూడా గత రెండు రోజుల నుండి జీరో పురోగతి ఉండడం ఏంటని కర్నూలు హౌసిం గ్ ఏఈ ని నిలదీశారు జీరో పురోగతి సాధిస్తే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు ఇళ్ళ నిర్మాణాలను రూఫ్ క్యాస్ట్ నుండి పూర్తిచేసే ప్రక్రియ శాతంలో పత్తికొండ, ఆలూరు, హాలహార్వీ మండలాలు పురోగతి సాధించాలని హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్లను కలెక్టర్ ఆదేశించారు. హౌసింగ్ పురోగతి పై ఏ విధంగా సమీక్షలు నిర్వహిస్తున్నారు అనే అంశంపై స్పెషల్ ఆఫీసర్స్ ని కూడా ఆరా తీస్తానన్నారు. బిలో బేస్మెంట్ స్థాయిలో అంతకంటే పై స్థాయిలో ఉన్న ఇళ్ల నిర్మాణాల పురోగతి సాధించడానికి సంబందించిన ఆన్లైన్ అడ్వాన్స్ పేమెంట్ బుకింగ్స్ లో ఎమ్మిగనూరు,కొసిగి, నందవరం, మంత్రాలయం మండలాలు చాలా తక్కువ శాతం నమోదు చేస్తున్నారని, ఆన్లైన్ అడ్వాన్స్ పేమెంట్ బుకింగ్స్ లో నిర్లక్ష్యం వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హౌసింగ్ పిడిని అదేశించారు. అదేవిధంగా ఏ సమయంలోనైనా సర్వర్ క్లోజ్ కావొచ్చని, అందుకే పెండింగ్ లో ఉన్న మండలాలలో ఆన్లైన్ అడ్వాన్స్ పేమెంట్ బుకింగ్స్ ఈరోజు లోపు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ పీడీకి సూచించారు. ఉపాధి హామీ పనులకు సంబంధించి లేబర్ మొబిలైజేషన్ లో తక్కువ శాతం నమోదు అయిందని, సంబంధించిన మండలాల ఎంపిడివో లను వివరణ కోరారు వర్షాలు పడడం వల్ల కొన్ని మండలాల్లో లేబర్ మొబిలైజేషన్ తక్కువ నమోదు అయిందని ఎంపిడివోలు తెలిపారు.. వర్షాలు పడినా కూడా లేబర్ మొబిలైజేషన్ శాతం తక్కువ నమోదు కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని డ్వామా పిడి ని అదేశించారు. హార్టికల్చర్ ప్లాంటేషన్ కి సంబంధించిన వివరాలను బ్లూ ఫ్రాగ్ యాప్ నందు నమోదు చేసే ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. టెలికాన్ఫరెన్స్లో హౌసింగ్ పిడి, డ్వామా పిడి, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ అసిస్టెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన బి. సుప్రియ

జూపాడు బంగ్లా, జూన్ 22, (మనం న్యూస్) : జూపాడుబంగ్లా మండల కేంద్రంలో నీ రెవిన్యూ కార్యాలయం నందు సీనియర్ అసిస్టెంట్ గా బి సుప్రియ బాధ్యతలు చేపట్టడం జరిగింది. గతంలో ఈ మె బండి ఆత్మకూరు మండలం రెవెన్యూ కార్యాలయం నందు రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తూ ఉండేది అని బదిలీపై జూ పాడు బంగ్లా మండలం రెవెన్యూ కార్యాలయం నందు సీనియర్ అసిస్టెంట్‌గాబాధ్యతలు స్వీకరించడం జరిగినది అని ఆమె తెలియజేశారు.

బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ఆదేశాల మేరకు ట్యాంకర్లతో మంచినీటి సరఫరా

జూపాడు బంగ్లా, జూన్ 22 (మనం న్యూస్) : మండల కేంద్రంలోని బంగ్లా గ్రామమునందు జంగాల పేట కాలనీకి చెందిన ప్రజలు మూడు రోజుల నుంచి తాగునీరు రాకపోవడం వలన నీళ్ల లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నందున బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ఆదేశాల మేరకు సూది రెడ్డి రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో జూపాడు బంగ్లా వైసిపి నాయకులు సోషల్ మీడియా కో కన్వీనర్ పరిగ సుంకన్న మోతే రాముడు కప్పర శివ మహేష్ కలిసి ట్యాంకర్లతో నీటిని తెప్పించి ఇంటింటికి సరఫరా చేయడం జరిగింది. అందుకు జంగాలపేట ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

ఆదోని ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక విజన్ అవసరం

- సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల ద్వారా పెద్ద
- ఎత్తున జీవనోపాధుల కల్పన కు చర్యలు తీసుకోవాలి
- జిల్లా కలెక్టర్ డా.జి.సృజన

కర్నూలు సిటీ, జూన్ 22, మనం న్యూస్ : ఆదోని ప్రాంత అభివద్ధికి ప్రత్యేక విజన్ అవసరం అని, ప్రస్తుతం ఉన్న పథకాల అమలు తో పాటు పెద్ద ఎత్తున జీవనోపాధుల కల్పన కు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి. సజన అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని మిని కాన్ఫరెన్స్ హాల్ లో ఆదోని ఏరియా డెవలప్మెంట్ అథారిటీ ద్వారా అభివధి కార్యక్రమాల నిర్వహణ పై కలెక్టర్ సంబంధిత జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు.. జాయింట్ కలెక్టర్ నారపు రెడ్డి మౌర్య, ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆదోని ప్రాంత అభివధికి ప్రభుత్వం చిత్త శుద్ధితో ఉందన్నారు. ఆదోని ప్రాంతం సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడి ఉందని, ఈ వెనుకబాటుకు చారిత్రక, సాంస్కతిక, ఆర్థిక కోణాల్లో కారణాలు కావొచ్చని, వీటన్నిటిని దష్టిలో పెట్టుకొని అభివద్ధికి ప్రణాళిక రచించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. విద్యారంగంలో నూతన కార్యక్రమాలు, బాల్య వివాహాల నివారణ, పరిశ్రమల స్థాపన పెద్ద ఎత్తున జీవనోపాధుల కల్పన, నీటిపారుదల, మౌలిక వసతుల అభివద్ధి తదితర కార్యక్రమాల అమలు ద్వారా ఈ వెనుకబాటుతనాన్ని రూపుమాపే అవకాశం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. నీటిపారుదల రంగ అభివద్ధి, మౌలిక వసతుల అభివద్ధి పైన ప్రభుత్వం దష్టి సారిస్తిందని, సూక్ష్మ మధ్య చిన్న తరహా పరిశ్రమల స్థాపన, ఇతర జీవనోపాధుల కల్పనపై అధికారులు దష్టి పెట్టాలని కలెక్టర్ సూచించారు. ఉన్న పథకాలను సంతప్తి స్థాయిలో అందజేయడం ఒక్కటే సరిపోదని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. ఆదోని సమీపంలో వెజిటబుల్ సోలార్ డ్రయ్యర్‌కు సంబంధించిన గోడౌన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళా సమాఖ్య ద్వారా దీనిని నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని డిఆర్డి ఏపీడిని ఆదేశించారు. ఇందుకు సంబంధించి ఎకరా భూమిని గుర్తించి నట్లు ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ కలెక్టర్కు వివరించారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఆదోని ప్రాంతంలో నాలుగువేల ఉల్లి ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, అందుకు అనుగుణంగా ఉల్లి ఈ ప్రాంతంలో పండించే విధంగా రైతు ఉత్పత్తిదారుల సంఘాలతో మాట్లాడాలని కలెక్టర్ హార్టికల్చర్ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు సంబంధిచిన అధికారులను ఆదేశించారు.. రేటు పడిపోయినా ఉల్లి పంటను కొంటామనే నమ్మకాన్ని రైతుల్లో కల్పించాలని, 5000 యూనిట్లకు తగ్గట్లుగా ఉల్లి పంట సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎమ్మిగనూరులో జీన్స్ క్లస్టర్ కు సంబంధించిన యంఎస్‌యంఇ ని ఏర్పాటు చేయాలని జిఎం డిఐసి ని ఆదేశించారు కనీసం 10 కోట్లతో ఈ ప్రాజెక్టు అమలు చేయవచ్చని కలెక్టర్ సూచించారు. ఇందుకోసం మెప్మా అధికారుల సహకారం తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అలాగే ఆదోని ప్రాంతంలో 11 వేల జీవనోపాధుల యూనిట్లను ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.. ఇందులో ఇప్పటివరకు 3,000 మందికి పైగా యూనిట్లు ఏర్పాటు చేశారన్నారు..మిగిలిన యూనిట్ల ఏర్పాటు కు కూడా ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.. పీఎం ఈజిపి, ముద్ర , స్టార్టప్ ఇండియా తదితర పథకాల ద్వారా ఈ యూనిట్ల ఏర్పాటుకు రుణాలిప్పించే బాధ్యత తీసుకోవాలని మెప్మా, డిఆర్‌డిఏ, ఇండస్ట్రీస్ శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు.. ఎంసెట్ క్రమం తప్పకుండా సమీక్ష చేయడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. సంక్షేమ శాఖ గహాల్లో పోస్ట్మెట్రిక్ విద్యార్థులకు స్కిల్ కోర్సెస్ నిర్వహించాలని సూచించారు. ఆదోని ప్రాంతంలో పర్యాటక ప్రాంతాల అభివద్ధి కూడా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ స్కిల్స్, ఇతర కోర్సుల్లో చేర్పించి వారు ఇక్కడే కాకుండా,ఎక్కడైనా వారి కాళ్ళ మీద వారు జీవించే విధంగా వారిలో విశ్వాసాన్ని పెంచాలన్నారు.. ఫెయిల్ అయిన విద్యార్థులు ఏం చేయాలో తెలియక వారి తల్లితండ్రులు నిశ్చయించిన బాల్య వివాహాన్ని చేసుకుంటున్నారన్నారు. అంతే కాకుండా బాల్య వివాహాల మీద అటు తల్లిదండ్రులకు ఇటు విద్యార్థులకు అవగాహన కల్పించి, వారిలో చైతన్యాన్ని తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. ఉపాధ్యాయులు పాఠశాలలకు క్రమం తప్పకుండా వెళ్లే విధంగా చూడాలని డీఈఓ ను ఆదేశించారు. అంతకుముందు ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ఆదోని ప్రాంతంలో ఉన్న పరిస్థితులను, తీసుకుంటున్న చర్యల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. సమావేశంలో సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

టిజి భరత్ సమక్షంలో టిడిపిలో చేరిన మహిళలు

కర్నూలు సిటీ, జూన్ 22, మనం న్యూస్ : కర్నూలు నగరంలోని 43వ వార్డు ఇందిరాగాంధీ నగర్‌కు చెందిన మహిళలు కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టిజి భరత్ సమక్షంలో టిడిపిలో చేరారు. మౌర్య ఇన్ లో జరిగిన ఈ కార్యక్రమంలో టిజి భరత్ వీరికి కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం టిజి భరత్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలవాల్సిన అవసరం ఉందన్నారు. చంద్రబాబు నాయుడు వస్తేనే రాష్ట్రం అభివద్ధి చెందుతుందన్నారు. కర్నూల్లో తనను ఎమ్మెల్యే గా గెలిపిస్తే అన్నివిధాలా అభివద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలు అందించి వివరించారు. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్త ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి పార్టీ విజయానికి కషి చేయాలని కోరారు. అనంతరం టిజివి సంస్థల ఆద్వర్యంలో చేపట్టిన ఉచిత వైద్య పరీక్షల కరపత్రాలను అందజేశారు. రూ. 3 వేలు విలువగల వైద్య పరీక్షలను కర్నూలు ప్రజల కోసం ఉచితంగా అందిస్తున్నామని.. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని భరత్ కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు రాజశేఖర్ రెడ్డి, శివన్న, నరేష్, ఈశ్వరయ్య, మహిళలు మేరి, జయమ్మ, ఝాన్సీ, కెజియా, దేవమ్మ, పర్వీన్ బేగం, రేష్మ, ఆసియా, రెహానా, తదితరులు పాల్గొన్నారు.

బాలికల విద్యాలయాలలో సీట్లను పెంచాలి

కర్నూలు సిటీ, జూన్ 22, మనం న్యూస్ : జిల్లా వ్యాప్తంగా ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో సీట్లను పెంచాలని అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ కర్నూల్ నగర సమితి ఆధ్వర్యంలో ఎస్.ఎస్.ఏ.పి.డి వేణుగోపాల్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగినది ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.సోమన్న మాట్లాడుతూ రాయలసీమ జిల్లాలో వెనుకబడిన జిల్లా లైనటువంటి కర్నూలు జిల్లాలో కూడా తీవ్రమైన కరువు కాటకాలతో ఉన్నటువంటి జిల్లా కర్నూలు జిల్లా అని ఈ కరువుని ఎదుర్కోలేకనే వందల మంది ప్రజలు ఇక్కడి నుంచి వేరే ప్రాంతాలకు వలసలు వెళుతున్నారు అని అలా వెళుతున్న సమయాల్లోన వారి పిల్లలకు రక్షణ కరువై పిల్లల చదువులను మధ్యలోనే ఆపివేసి వారితోపాటు వలసలకు తీసుకు వెళ్తూ ఉన్నారని దీంతో వందల మంది విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారు మరి ముఖ్యంగా కే.జీ.బీ.వీ లలో రక్షణ తో పాటు అమ్మాయిల చదువులు కూడా బాగుంటాయి అన్న ఉద్దేశంతో చాలా మంది విద్యార్థినిల తల్లిదండ్రులు కే.జీ.బీ.వీ లలో చేర్పించేందుకు ఎక్కువ ప్రాధాన్యత చూపుతూ ఉన్నారని ఒకవేళ అందులో సీటు రాకపోతే పిల్లల చదువులు మధ్యలోనే ఆపివేసి వారితో పాటు వలసలకు పిల్లలని కూడా తీసుకు వెళ్తా ఉన్నారని ఇటువంటి తరుణం ఉన్నటువంటి ఈ ప్రాంతంలో విద్యార్థులు చదువులను దష్టిలో ఉంచుకొని విద్యార్థినిల అక్షరాస్యతను పెంచే విధంగా అప్లికేషన్ పెట్టుకున్న ప్రతి విద్యార్థికి సీట్లు వచ్చేలా జిల్లా అధికారులు చొరవ తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు ఒకవేళ కే.జీ.బీ.వీ లలో సీట్లు పెంచకపోతే జిల్లా వ్యాప్తంగా విద్యార్థులను విద్యార్థి తల్లిదండ్రులను కలుపుకొని కలెక్టరేట్ ని కూడా ముట్టడిస్తామనివారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు జి.వెంకటేష్ జి మునిస్వామి నగర సహాయ కార్యదర్శి ఎస్.విజయ్ కుమార్ నగర నాయకులు ప్రసాద్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా కేజీబీవీ కాంట్రాక్ట్ టీచర్స్ నియామకాలు

కర్నూలు సిటీ, జూన్ 22, మనం న్యూస్ : కేజీబీవీ కాంట్రాక్ట్ టీచర్స్ నియామకాలు పారదర్శకంగా జరుగుతున్నాయని జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య పాత్రికేయుల సమావేశంలో తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో కేజీబీవీ ఉపాధ్యాయ నియామకాలకు సంబంధించి జాయింట్ కలెక్టర్ నారాపు రెడ్డి మౌర్య పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య మాట్లాడుతూ కేజీబీవీ పాఠశాలలోని 239 ఖాళీలకు గాను7850 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఒక పోస్టుకు ముగ్గురు చొప్పున 634 మంది అభ్యర్థుల లిస్ట్ వచ్చిందన్నారు. మెరిట్ ను బట్టి నూటికి 85 మార్కులు అనగా ఎస్ఎస్సికి 10 ఇంటర్మీడియట్ కు 10 డిగ్రీకి 30 ఈ విధంగా క్యాలిక్యులేట్ చేయడం ఎవరైతే, కేజీబీవీ లో పని చేశారో వారికి గరిష్ఠంగా 8 మార్కులు అదనంగా ఇలాంటి వన్నీ కలిసి మొత్తం 85 మార్కులు స్కిల్ టెస్ట్ కి 15 అనగా మొత్తం 100 మార్కులు అన్నారు. 634 మంది అభ్యర్థుల సర్టిఫికెట్స్ వెరిఫై చేస్తున్నామని నిన్నటి వరకు 400 సర్టిఫికెట్లు వెరిఫై చేయడం జరిగిందని అన్నారు.ఎవరైనా హాజరు కాకుండా మెరిట్ లిస్టులో వారి పేరు ఉంటే వారి సర్టిఫికెట్ల ధ్రువీకరణ చేసుకునే అవకాశం కల్పించామని అన్నారు,క్యాండిడేట్స్ ఎదురుగా సర్టిఫికెట్ల ధ్రువీకరణ చేయడం జరుగుతుందన్నారు. ఇది పూర్తిగా మెరిట్ బేస్ మీద చేయడం జరుగుతుందన్నారు. ఇందులో ఎవరి ఇన్వాల్వెమెంట్ ఉండదన్నారు. స్కిల్ టెస్ట్ కూడా కమిటీ ద్వారానే అభ్యర్థులకు కరెంట్ అఫైర్స్ పైన ఎంత అవగాహన ఉన్నది అనే దాని పై మార్కులు వేయడం జరుగుతుందన్నారు.సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కొరకు పది టీములు ఏర్పాటు చేశామని ప్రతి టీం లో ఒక ప్రధానోపాధ్యాయుడు, ఇద్దరు స్కూల్ అసిస్టెంట్లు ఒక సపోర్టింగ్ స్టాఫ్ సభ్యులుగా ఉంటారని అన్నారు. కేజీబీవీ లో పని చేసే వారికి కూడా అవకాశం కల్పిస్తున్నామని జాయింట్ కలెక్టర్ అన్నారు.

కర్నూలులో ఉన్న వేదావతి ప్రాజెక్టు నిర్మాణానికి ప్రభుత్వం నిధులు కేటాయించి, యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

- ప్రాజెక్టు నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం మెరుగైన నష్ట పరిహారం ఇవ్వాలి
- సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య
- సీపీఐ ఆధ్వర్యంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్యకి వినతిపత్రం అందజేత

కర్నూలు సిటీ, జూన్ 22, మనం న్యూస్ : కర్నూలు జిల్లాలో పెండింగ్‌లో ఉన్న వేదవతి ప్రాజెక్టు నిర్మాణానికి ప్రభుత్వం తక్షణమే నిధులు కేటాయించి, యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య పేర్కొన్నారు. గురువారం సీపీఐ ఆధ్వర్యంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్యకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య మాట్లాడుతూ ఆలూరు అత్యంత వెనుకబడిన ప్రాంతమని, కరువు, కాటకాలకు నిలయంగా ఉందని అన్నారు. నియోజకవర్గ ప్రజలు ప్రతి సంవత్సరం సుదూర ప్రాంతాలకు వలస పోయి బ్రతుకుతూ ఇబ్బందులకు గురి అవు తున్నారని అన్నారు. తాగునీటికి సైతం తుంగభద్ర దిగువ కాలువ పై ఆధారపడి ప్రజలు జీవనం చేస్తున్నారని అన్నారు. ఆలూరు నియోజకవర్గంతో పాటు పశ్చిమ ప్రాంతం అభివద్ధి చెందాలంటే వేదావతి ప్రాజెక్టు నిర్మాణమే ఏకైక శరణమని, నిర్మాణ పనులు త్వరగా పూర్తయితే ఆలూరు చిప్పగిరి హాలహరి లె గుండా మండలాల్లో 80 వేల ఎకరాలకు సాగునీరు, 253 గ్రామాలకు త్రాగునీరు అందించవచ్చని నిపుణులు రూపకల్పన చేశారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక 1942 కోట్ల రూపాయల అంచనాతో ప్రాజెక్టు పూర్తి చేయడానికి టెండర్లు పిలిచి పనులు ప్రారంభించారని అన్నారు. ఈ నాలుగు సంవత్సరాల కాలంలో కాంట్రాక్టర్ 120 కోట్ల విలువ చేసే పైపు లైన్ పనుల చేశారని, కానీ వారికి కేవలం 16 కోట్లు మాత్రమే ప్రభుత్వం బిల్లులు చెల్లించిందని అన్నారు. దీంతో అర్ధాంతరంగా పనులు నిలుపుదల చేసి కాంట్రాక్టర్ వెళ్లిపోయారని అన్నారు. నిధులు విడుదల చేయడంలో ప్రభుత్వం శ్రద్ధ వహించడంలో పూర్తిగా విఫలం కావడంతో ప్రాజెక్టు నిర్మాణం ప్రశ్నార్థకంగా మారిందని అన్నారు. దీని కారణంగా ఈ ప్రాంతానికి తీరాన అన్యాయం జరుగుతుందని, మరింత కరువు కాటకాలకు నిలయంగా మారే ప్రమాదం ఉందని ఆయన అన్నారు. నియోజకవర్గంలో ఆస్పరి మండలానికి ఎటువంటి నీటి సౌకర్యం లేక సాగునీరు,త్రాగునీరు లేక ప్రజలు దిన దిన గండంగా బ్రతుకుతున్నారని అన్నారు. ఈ మండలానికి వేదావతి ప్రాజెక్టు ద్వారా మండలంలో అన్ని గ్రామాలకు సాగునీరు త్రాగునీరు అందించడానికి ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని అన్నారు. ఇప్పటికే ఆస్పరి మండలాన్ని ప్రాజెక్టు పరిధిలో చేర్చాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో ఆలూరు, చిప్పగిరి, హాలహార్వి, ఆస్పరి, దేవనకొండ మండలాల్లో ప్రజల చేత సంతకాలు సేకరించి అధికారులకు సమర్పించామని అన్నారు. జాయింట్ కలెక్టర్ గారు స్పందించి తక్షణమే ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లి ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు కేటాయించి, పెండింగ్లో ఉన్న పనులు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని అన్నారు. కావున ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి వేదావతి ప్రాజెక్టు నిర్మాణానికి ప్రభుత్వం నిధులు కేటాయించి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి, ప్రాజెక్టు నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు 2013 భూ సేకరణ చట్ట ప్రకారం మెరుగైన నష్టపరిహారం ఇవ్వాలని, వేదావతి ప్రాజెక్టు ద్వారా ఆస్పరి మండలానికి సాగునీరు, త్రాగునీరు అందించాలని, హంద్రీనీవా ప్రాజెక్టు పందికోన రిజర్వాయర్ కుడి కాలువ ద్వారా దేవనకొండ మండలంలో ఆయకట్టు స్థిరీకరణ పనులు పిల్ల కాలువ పనులు పూర్తి చేసి 45 వేల ఎకరాలకు సాగునీరు మండలంలోని అన్ని గ్రామాలకు త్రాగునీరు ఇవ్వాలని, హంద్రీనీవా ప్రధాన కాలువ ద్వారా దేవనకొండ మండలంలో ఉన్న చెరువుల న్నింటిని నింపాలని, లేనిపక్షంలో సీపీఐ అధ్వర్యంలో ప్రజలందరినీ ఏకం చేసి, ప్రభుత్వ కార్యాలయాల ముట్టడితోపాటు, కలెక్టర్ కార్యాలయాన్ని కూడా ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈ వినతి పత్రం సమర్పించిన వారిలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శులు ఎస్.ఎన్. రసూల్, ఎస్.మునెప్ప, జిల్లా కార్యవర్గ సభ్యులు మద్దిలేటి శ్రెష్టి, నగర కార్యదర్శి పి.రామకష్ణారెడ్డి, సహాయ కార్యదర్శులు సి.మహేష్, డి.శ్రీనివాసరావు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్. శరత్ కుమార్, ఏఐటీయూసీ నాయకులు రాము తదితరులు ఉన్నారు.

ఊరంతా సమస్యలే : టిజి భరత్

కర్నూలు సిటీ, జూన్ 22, మనం న్యూస్ : నగరంలో ఏ వీధికి వెళ్లినా సమస్యలే దర్శనమిస్తున్నాయని కర్నూలు నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇంచార్జి టిజి భరత్ అన్నారు. కర్నూలు నగరంలోని 5వ వార్డు పరిధిలోని చిత్తారి వీధిలో ఆయన వార్డు పర్యటన చేపట్టి ఇంటింటికి వెళ్లి ప్రజలను కలిశారు. భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలను ప్రజలకు అందించి టిడిపి మొదటి విడత మేనిఫెస్టోను వివరించారు. వార్డు పర్యటనకు వచ్చిన టీజీ భరత్ కు ప్రజలు సమస్యలు చెప్పుకున్నారు. డ్రైనేజీలు క్లీన్ చేయడం లేదని, అర్హత ఉన్నప్పటికీ పింఛన్ అందడం లేదని మొరపెట్టుకున్నారు. ఈ సందర్భంగా టిజి భరత్ మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం వస్తే ప్రజల సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని హామీ ఇచ్చారు. చంద్రబాబు నాయుడు విజనరీ లీడర్ అని.. ఆయన వస్తేనే రాష్ట్రానికి భవిష్యత్తు ఉంటుందన్నారు. రాష్ట్రం అభివద్ధి కావాలని కోరుకునేవారు చంద్రబాబు నాయుడుకు ఓటు వేయాలని.. కర్నూలు అభివద్ధి కోసం తనకు ఓటు వేయాలని భరత్ అభ్యర్థించారు. తన తండ్రి కంటే ఎక్కువగా అభివద్ధి చేసేందుకే తాను రాజకీయాల్లోకి వచ్చానన్నారు. ఒక అవకాశం ఇచ్చి తన పనితీరు చూడాలని ప్రజలను ఆయన కోరారు. ఇక ఇంటింటికి వెళ్లి ఆయన ప్రజలను కలుస్తున్న సమయంలో టిజివి సంస్థల ఆధ్వర్యంలో చేపట్టిన ఉచిత వైద్య పరీక్షల కరపత్రాలను కూడా అందించారు. రూ. 3 వేల రూపాయలు విలువ చేసే వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తున్నామని ప్రజలందరూ వెళ్లి గుండెకు సంబంధించిన వైద్య పరీక్షలు తప్పకుండా చేపించుకోవాలని కోరారు. కర్నూలు బాగుకోసం తనకు ఓటు వేయాలని ప్రజలను ఆయన కోరారు. ఏ వీధికి వెళ్ళినా సమస్యలు దర్శనమిస్తున్నాయని.. తనకు ఓటు వేస్తే సమస్యలు లేని కర్నూలుగా చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు బాలు, షఫీవుల్లా, రాజ్యలక్ష్మి, భాస్కర్, నాగరాజు, సురేష్, సుశీలమ్మ, ఇంద్రజ, శ్రీనివాసులు, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

బాలల సంరక్షణ కోసం డిసిపియు విభాగంలో నందు తాత్కాలిక నియామకాలు

కర్నూలు సిటీ, జూన్ 22, మనం న్యూస్ : బాలల సంరక్షణ కోసం చైల్డ్ హెల్ప్ లైన్ నందు తాత్కాలిక నియామకాలు చేపట్టడం జరిగింది. జిల్లా కలెక్టర్ డా.జి.సజన తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు చైల్డ్ హెల్ప్ లైన్‌కు సంబంధించి ఎంపికైన వారికి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళ శిశు సంక్షేమ శాఖకు సంబంధించి చైల్డ్ హెల్ప్ లైన్ (డిసిపియు) జిల్లా బాలల సంరక్షణ విభాగంలో రెండు నెలల వరకు తాత్కాలిక నియామకం చేపట్టడం జరిగిందన్నారు. వీరిలో కో-ఆర్డినేటర్, కౌన్సిలర్, కేస్ సూపర్వైజర్ పోస్టుల కోసం జిల్లా సెలక్షన్ కమిటీ ద్వారా తీసుకోవడం జరిగిందన్నారు. డిసిపియు యూనిట్ లో నందు 8 మంది సిబ్బంది చేస్తారని, వారిలో ముగ్గురు రైల్వే స్టేషన్ నందు, ముగ్గురు బస్ స్టాండ్ నందు విధులు నిర్వహిస్తారన్నారు. అందుకుగాను 12 మందిని ఎంపిక చేశారని వారిలో ఒకరు గైర్హాజరు కాగా మొత్తం 11 మందికి మౌఖిక పరీక్ష ద్వారా వారిని ఎంపిక చేసి ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సిడబ్ల్యుసి మెంబర్ సంజీవ రెడ్డి, ఐసిడిఎస్ పిడి ఉమామహేశ్వరి, డిసిపిఓ శారద, కీర్తి తదితరులు పాల్గొన్నారు.

క్వార్టర్స్‌కు దూసుకెళ్లిన ప్రణయ్!

న్యూఢిల్లీ: తైపీ ఓపెన్ 2023 టోర్నీలో భారత స్టార్ షట్లర్ హెచ్ఎస్ ప్రణయ్ దుమ్ము రేపాడు. అద్భుత ప్రదర్శనతో ఈ టోర్నీ క్వార్టర్ ఫైనల్కు చేరాడు. గురువారం జరిగిన పురుషుల సింగిల్స్ ప్రిక్వార్టర్లో ఏడో సీడ్ హెచ్ఎస్ ప్రణయ్ 21-9, 21-17 తేడాతో ఇండోనేషియా ఆటగాడు టామీ సుగిర్తోపై విజయం సాధించాడు.కేవలం 36 నిమిషాల్లోనే ముగిసిన ఈ మ్యాచ్లో ప్రణయ్ పూర్తి ఆధిప్యం చెలాయించాడు. తిరుగులేని బేస్లైన్ గేమ్తో ప్రత్యర్థిని ఓడించి మరీ క్వార్టర్ ఫైనల్కు దూసుకెళ్లాడు. భారత్ నుంచి ఒకే ఒక్క ఆటగాడు మాత్రమే తైపీ టోర్నీలో పోరాడుతున్నాడు. తన తదుపరి మ్యాచ్లో ఐదో ర్యాంకర్ అగస్ నకాలాంగ్తో ప్రణయ్ అమీతుమీ తేల్చుకోనున్నాడు. ఈ ఏడాది ప్రణయ్ అద్భుత ప్రదర్శన కనబరుస్తున్నాడు. గత నెలలో జరిగిన మలేసియా మాస్టర్స్ 2023 టోర్నీలో సింగిల్స్ విజేతగా నిలిచిన ప్రణయ్.. ఇండోనేషియా ఓపెన్ సెమీఫైనల్లో ఓటమిపాలయ్యాడు.

డెన్మార్క్కు చెందిన టాప్ సీడ్ అక్సెల్సెన్ 21-15, 21-15 తేడాతో ఏడో సీడ్ ప్రణయ్ను మట్టి కరిపించాడు. మరో సింగిల్స్ మ్యాచ్లో పారుపల్లి కశ్యప్ 16-21, 17-21 తేడాతో తైవాన్కు చెందిన ఎల్వై సూ చేతి లో ఓటమిపాలయ్యాడు. తైపీ ఓపెన్ టోర్నీకి భారత స్టార్ షట్లర్లు పీవీ సింధు, సైనా నెహ్వాల్, కిదాంబి శ్రీకాంత్ దూరంగా ఉన్నారు.

ఓలీ రాబిన్సన్.. ఈ ఓవరాక్షనే తగ్గించుకో! రికీ పాంటింగ్ చురకలు!

లండన్: ఇంగ్లండ్ యువ పేసర్ ఓలీ రాబిన్సు ఆస్ట్రేలియా దిగ్గజ క్రికెటర్ రికీ పాంటింగ్ మండిపడ్డాడు. మైదానంలో ఓవరాక్షన్ తగ్గించుకొని బౌలింగ్ ఫోకస్ పెట్టాలని చురకలంటించాడు. యాషెస్ సిరీస్లో భాగంగా ఎడ్జ్బాస్టన్ వేదికగా జరిగిన తొలి టెస్టో ఆస్ట్రేలియా 2 వికెట్ల తేడాతో థ్రిల్లింగ్ విక్టరీ నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ విజయంతో ఐదు టెస్ట్ సిరీస్లో శుభారంభం చేసిన ఆసీస్ 1-0తో ఆధిక్యంలో నిలిచింది. అయితే ఈ మ్యాచ్ చివరి రోజు నిలకడగా ఆడుతున్న ఆసీస్ బ్యాటర్ ఉస్మాన్ ఖవాజాను ఓలీ రాబిన్సన్ తన మాటలతో కవ్వించే పని చేశాడు. రాబిన్సన్ స్లెడ్జింగ్ హద్దులు ధాటడంతో సీనియర్ పేసర్ జేమ్స్ అండర్సన్ అతన్ని పక్కకు తీసుకెళ్లాడు. ఈ ఘటన తీవ్ర చర్చనీయాంశం కాగా.. మ్యాచ్ అనంతరం ఓలీ రాబిన్సన్ను అధికారిక బ్రాడ్కాస్టర్ హోస్ట్ వివరణ కోరాడు. తన స్లెడ్జింగ్ను సమర్థించు కునే ప్రయత్నం చేసిన ఓలీ రాబిన్సన్.. గతంలో తమ జట్టుపైనా రికీ పాంటింగ్ సహా ఇతర ఆసీస్ ఆటగాళ్లు ఇలానే కవ్వింపులకు పాల్పడ్డారని పేర్కొన్నాడు. ఈ వ్యాఖ్యలపై స్పందించిన రికీ పాంటింగ్.. రాబిన్సన్ చేసిన వ్యాఖ్యలు సరైనవి కాదని ఆగ్రహం వ్యక్తం చేశాడు. స్లెడ్జింగ్ వివాదంలోకి తన పేరును లాగాల్సిన అవసరం ఏం ఉందన్నాడు.

ఓడినా తగ్గేదేలే.. ఈసారి బజ్‌బాల్ 2.0 చూపిస్తాం : ఇంగ్లండ్ కోచ్

లార్డ్స్ : ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్‌లో శుభారంభం దక్కక పోయినా.. తమ అప్రోచ్లో ఎలాంటి మార్పు ఉండదని ఇంగ్లండ్ హెడ్ కోచ్ బ్రెండన్ మెక్కల్లమ్ అన్నాడు. లార్డ్స్ వేదికగా జరిగే రెండో టెస్ట్‌లో మరింత దూకుడుగా ఆడుతామని తెలిపాడు. బర్మింగ్హామ్ వేదికగా జరిగిన తొలి టెస్ట్‌లో ఆస్ట్రేలియా 2 వికెట్ల తేడాతో థ్రిల్లింగ్ విక్టరీ నమోదు చేసింది. బజ్‌బాల్ గేమ్‌తో దూకుడుగా ఆడిన ఇంగ్లండ్.. చివరకు అదే ఆటతీరుతో ఓటమిపాలైంది. మొదటి ఇన్నింగ్స్‌ను త్వరగా డిక్లేర్డ్ చేయడంతో పాటు రెండో ఇన్నింగ్స్‌లో ధాటిగా ఆడే క్రమంలో స్వల్ప స్కోరే నమోదు చేసింది. ఇంగ్లండ్ చేజేతులా పరాజయం పాలైందని మాజీ క్రికెటర్లు విమర్శలు గుప్పించారు. బజ్‌బాల్ క్రికెట్‌తో పాటు కాస్త తెలివిగా కూడా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ఈ విమర్శలను పట్టించుకొని ఇంగ్లండ్ టీమ్ మాత్రం దూకుడే తమ మంత్రమని స్పష్టం చేసింది. ఇప్పటికే తాము ఎట్టి పరిస్థితుల్లోనూ ఆటతీరును మార్చుకొనే ప్రసక్తే లేదని ఇంగ్లండ్ కెప్టెన్ బెన్‌స్టోక్స్ తెలపగా.. తాజాగా కోచ్ బ్రెండన్ మెక్కల్లమ్ అవే వ్యాఖ్యలు చేశాడు. 'మా ఆటతీరు ఇంకా దూకుడుగా ఉంటుంది. బజ్‌బాల్ 2.0 చూపించేందుకు ప్రయత్నిస్తాం. టెస్ట్ క్రికెట్‌ను మరింత ముందుకు తీసుకెళ్లడానికి మా ఆట తీరు ఉపయోగపడుతుంది. ఆసీస్ తమ ఆట తీరుతో విజయం సాధించింది. వారు వ్యూహాలను కొనసాగించాలని భావిస్తారు. ఇక మేం కూడా మా ప్రణాళికలతో బరిలోకి దిగుతాం. దూకుడుగా ఆడటం వల్ల టెస్టు క్రికెట్ రసవత్తరంగా మారుతుంది. లారడ్స్ టెస్టులో మేం ఇంకాస్త దూకుడైన ఆటతీరును ప్రదర్శిస్తాం. విజయం సాధించడానికి అవసరమైన అన్ని చేస్తాం. చాలామంది దూకుడుగా నిర్ణయాలు తీసుకోవడ ంపై విమర్శలు చేస్తుంటారు. దూకుడుగా ఆడటం వల్ల టెస్టు మ్యాచ్ను చూసేందుకు అభిమానులకు ఆసక్తి పెరుగుతుంది. హెవీ వెయిట్ బాక్సింగ్ పోటీలనే తీసుకుంటే ప్రతి ఒక్కరూ ఒకేలా ఫైట్ చేయరు. ఇది కూడా సేమ్ టు సేమ్. ప్రపంచ వ్యాప్తంగా టెస్టు క్రికెట్‌పై ఆసక్తి పెరిగింద నడంలో ఎలాంటి సందేహం లేదు. ఆసీస్ తమ వ్యూహాలను అమలు చేసి విజయ వంతమైంది. మేం కూడా ఇలానే ఆడి గెలుస్తాం' అని మెక్కల్లమ్ చెప్పుకొచ్చాడు. జూన్ 28 నుంచి లారడ్స్ వేదికగా రెండో టెస్టు ప్రారంభం కానుంది.

మనం సినిమా
manamcinema

కాజల్‌కు కలిసొచ్చింది

సౌత్ ఇండస్ట్రీలో ఎప్పుడూ ఏదోవిధంగా వార్తల్లో ఉండడానికి ప్రయత్నించే నటీమణుల్లో కాజల్ అగర్వాల్ ఒకరు. తెలుగు, తమిళం, హిందీ భాషల్లో కథానాయకిగా నటిస్తూ ఇండియన్ నటిగా గుర్తింపు పొందిన నటి ఈమె. తెలుగు చిత్రం మగధీరతో కాజల్ అగర్వాల్ లక్ మొదలైందనే చెప్పాలి. అంతకుముందు కొన్ని చిత్రాల్లో నటించినా సరైన బ్రేక్ రాలేదు. అలాంటిది మగధీర చిత్రం తరువాత స్టార్ హీరోయిన్ల లిస్టులో చేరిపోయింది. అంతేకాకుండా వరుసగా ప్రముఖ నటుల సరసన నటించే అవకాశాలను సంపాదించుకుంది. అలా అగ్రకథానా యకిగా నటిస్తుండగానే గౌతమ్ కిచ్లుతో ప్రేమలో పడి 2020లో సైలెంట్గా పెళ్లి కూడా చేసుకున్నారు. పెళ్లి అయిపోవడంతో కాజల్ అగర్వాల్ సినీ కెరియర్కు ఫుల్స్టాప్ పడినట్టే అనే ప్రచారం జరిగింది. అలాంటిది ఈమెను ఇండియన్-2 చిత్రం కాపాడిందని చెప్పాలి. ఈ చిత్రంలో నటిస్తుండగానే కాజల్ అగర్వాల్ పెళ్లి చేసుకుని ఒక బిడ్డకు తల్లి కూడా అయ్యింది. ఇదంతా జరగడానికి రెండేళ్లు పట్టింది. అయితే అలాంటి పరిస్థితుల్లో ఇండియన్-2 చిత్రం పలు కారణాల వల్ల షూటింగ్ ఆగిపోయింది. మళ్లీ షూటింగ్ ప్రారంభమయ్యే సమయానికి కాజల్ అగర్వాల్ మళ్లీ నటించడానికి సిద్ధమైంది. అందుకు చాలా కసరత్తులే చేసింది. కాగా ఇండియన్-2 చిత్రం ఇంకా పూర్తి కాలేదు. అంతలోనే కాజల్ అగర్వాల్ తెలుగులో మరో రెండు చిత్రాలలో నటించే అవకాశాలు వరించాయి. దీంతో కాజల్ గ్రాఫ్ మళ్లీ పెరగడం ఖాయమనే వార్తలు వెలువడుతున్నాయి.

మహేష్ - రాజమౌళి ప్రాజెక్ట్‌పై

మరోసారి హాలీవుడ్ రూమర్.?

ప్రస్తుతం మన టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా దర్శకుడు త్రివిక్రమ్ తో అయితే గుంటూరు కారం అనే మాస్ సబ్జెక్టు చేస్తున్న సంగతి తెలిసిందే. ఇక ఈ చిత్రం తర్వాత మహేష్ కెరీర్ లో 29వ సినిమా దర్శక దిగ్గజం ఎస్ ఎస్ రాజమౌళితో ఓ గ్లోబల్ లెవెల్ ప్రాజెక్ట్ చేస్తుండగా ఈ ప్రాజెక్ట్ పై అయితే చెప్పలేని రేంజ్ అంచనాలు ఉన్నాయి.

ఇక ఈ ప్రాజెక్ట్ పై అయితే ఎప్పటికప్పుడు కొన్ని క్రేజీ అప్డేట్స్ రూమర్స్ వినిపిస్తూ వస్తుండగా అలా మరో ఊహించని బజ్ అయితే ఒకటి సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఈ చిత్రంలో హాలీవుడ్ నుంచి అయితే రీసెంట్ ఓ యంగ్ అండ్ స్టార్ హీరోయిన్ కనిపించనుంది రూమర్స్ మొదలయ్యాయి. ఇక దీనికి ముందే హాలీవుడ్ స్టార్ నటుడు క్రిస్ హెమ్స్ వర్త్ కనిపిస్తాడని కూడా పలు గాసిప్స్ వచ్చాయి. అయితే ప్రస్తుతానికి ఏది కూడా వాస్తవం కాదు కానీ ఈ సెన్సేషనల్ ప్రాజెక్ట్ కి అయితే హాలీవుడ్ హంగులు కలవకుండా ఉండవు అని చెప్పడానికి కూడా లేదు. మరి వాటి అన్నిటికీ కాలమే సమాధానం చెప్పాలి.

విజయ్ ఫస్ట్ ఇంప్రెషన్ అదే..

చెప్పేసిన మిల్కీ బ్యూటీ!

మిల్కీ బ్యూటీ తమన్నా, బాలీవుడ్ నటుడు విజయ్ వర్మ జంటగా లస్ట్ స్టోరీస్-2 వెబ్ సిరీస్లో నటించారు. ఈ జంట సినిమాల్లోనే కాదు.. నిజ జీవితంలో ప్రేమలో ఉన్నట్లు ఇప్పటికే ప్రకటించారు. ఇటీవలే ఈ సిరీస్కు సంబంధించిన ట్రైలర్ను మేకర్స్ రిలీజ్ చేశారు. ఇందులో తమన్నా, విజయ్ వర్మ రొమాంటిక్ సీన్స్ మరింత బోల్డా ఉన్నాయంటూ కామెంట్స్ కూడా వస్తున్నాయి. ప్రస్తుతం లస్ట్ స్టోరీస్-2 ప్రమోషన్స్లో భాగంగా తమన్నా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ సిరీస్ గురించి పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. తాజాగా లస్ట్ స్టోరీస్-2 లో మొదటి రోజు షూటింగ్ ఎందుకు రద్దు చేయాల్సి వచ్చిందో తమన్నా భాటియా వెల్లడించింది. అంతే కాకుండా విజయ్ వర్మ ఫస్ట్ ఇంప్రేష్న్ నోరు విప్పింది. తనకు ఆరోగ్యం సరిగా లేకపోవడంతో షూటింగ్కి హాజరు కాలేకపోయానని తమన్నా తెలిపింది. అయితే విజయ్ వర్మ మాత్రం తాను ఈ సిరీస్ పట్ల భయంగా ఉన్నట్లు భావించాడని పేర్కొంది. తమన్నా మాట్లాడుతూ.. 'తాను ఏడెనిమిది రోజులు షూట్ చేశా. కానీ ఇది చాలా కఠినంగా అనిపించింది. మొదటి రోజు షూట్ను రద్దు చేసుకున్నప్పుడు ఈ సిరీస్ పట్ల తాను భయంగా, పిరికితనంగా ఉన్నట్లు విజయ్ భావించాడు. కానీ నేను ఓ పవర్ఫుల్ నటుడితో కలిసి పనిచేసే అవకాశం వచ్చిందని భావించా. అంతే కాదు విజయ్ కూడా ఓ ఊసరవెల్లి. తనకు నిర్దిష్టమైన పాత్ర కోసం ఎలాగైనా మారతాడు. నేను అతని పనిని గతంలో కూడా చూశా.' అంటూ నవ్వుతూ చెప్పుకొచ్చింది.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Akshara Printers, Jana chaitanya Colony, Plot No.47, Tiruchanoor Road, Tirupathi (AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.